JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । మంగళవారం 27-10-2026
Medchal - Malkajgiri । Tuesday 27-10-2026
Follow: jayabherinews
సంపుటి : 03 । సంచిక : 146
పేజీలు : 8 । వెల : 5
Vol. 03 । Issue 146 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889 call me
jayabheripaper@gmail.com
జయభేరి దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
చదవండి • విశ్వసించండి • తెలుసుకోండి

## అమిత్ షా పరువు నష్టం కేసు

- రాహుల్ పై యూపీ కోర్టు కీలక తీర్పు..!



**జయభేరి, న్యూఢిల్లీ :**

2018లో కర్నాటకలో ఎన్నికల ప్రచారం సందర్భంగా కేంద్ర హోంమంత్రిగా ఉన్న అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల కేసులో దాఖలైన పరువు నష్టం కేసులో ఇవాళ యూపీ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో రాహుల్ గాంధీని యూపీ స్థానిక కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. దీంతో కీలకమైన యూపీ ఎన్నికల వేళ రాహుల్ గాంధీతో పాటు విపక్ష కూటమికీ ఊరట లభించినట్లయింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో బెంగళూరులో జరిగిన ఒక ప్రచార సభలో అప్పటి బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా గురించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై యూపీలోని ఆ పార్టీ నేత విజయ్ మిశ్రా పరువునష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసులో రాహుల్.. 2024 ఫిబ్రవరి 20న కోర్టు ఎదుట లొంగిపోగా, ఆయనకు బెయిల్ మంజూరైంది. 2024 జూలై 26న ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు, ఆ తర్వాత ఫిర్యాదుదారు, ఇతర సాక్షులను విచారించారు. అనంతరం ఈ ఏడాది మార్చిలో రాహుల్ గాంధీ వాయిస్ శాంపిల్‌ను సరిపోల్చాలని కోరుతూ దాఖలైన పిటిషన్ ను ట్రయల్ కోర్టు, జిల్లా కోర్టు, అలహాబాద్ హైకోర్టు కొట్టేశాయి. ఈ కేసులో రాహుల్ గాంధీ స్వయంగా ఇవాళ కోర్టుకు హాజరై నిర్దోషిగా విడుదలయ్యారు. అమిత్ షాపై రాహుల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి 2018లో నమోదైన క్రిమినల్ పరువు నష్టం కేసులో, యూపీలోని సుల్తాన్‌పూర్‌లో ఉన్న ప్రత్యేక ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు ఆయన్ను నిర్దోషిగా విడుదల చేసింది. ఇవాళ కోర్టు తుది తీర్పు నేపథ్యంలో రాహుల్ స్వయంగా హాజరయ్యారు. మొత్తం 8 ఏళ్ల పాటు సాగిన ఈ కేసులో ఎట్టకేలకు రాహుల్ గాంధీ విడుదల కావడంతో యూపీలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. వచ్చే ఏడాది యూపీలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న వేళ రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమిలోని మిత్రపక్ష నేత అఖిలేష్ యాదవ్ బీజేపీపై పైచేయి సాధించేందుకు ఈ తీర్పు వీలు కలిగించింది.మరోవైపు ఇవాళ ఈ కేసులో హాజరయ్యేందుకు వెళ్తున్న రాహుల్ గాంధీ కాన్వాయ్ లో వాహనాలు ఎక్స్ ప్రెస్ వేపై ఢీకొన్నాయి. ఈ ఘటనలో రాహుల్ క్షేమంగా బయటపడ్డారు.



## తుమ్మిడిహెట్టిపై కీలక ముందడుగు!

- 152 మీటర్ల ఎత్తుకు తెలంగాణ ప్రతిపాదన
- ఫడ్నవీస్ సానుకూల స్పందన.. అధికారుల కమిటీతో అధ్యయనం
- ముంపు భూములు, నీటి లభ్యతపై సమగ్ర పరిశీలన
- రైతులకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ సర్కారు సంసిద్ధత
- ఐదు దశాబ్దాల ప్రాజెక్టుకు పరిష్కారం దిశగా అడుగులు
- ఆదిలాబాద్ గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై రేవంత్ ప్రత్యేక దృష్టి

**తెలంగాణ సాగునీటి రంగానికి అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై మరో ముందడుగు పడింది. ప్రాజెక్టు ఎత్తును 148 మీటర్ల నుంచి 152 మీటర్లకు పెంచాలన్న తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనపై మహారాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. అయితే, తుది నిర్ణయానికి ముందు సాంకేతిక, పర్యావరణ, ముంపు ప్రభావం, నీటి లభ్యత తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. ముంబైలోని సహ్యాద్రి ప్రభుత్వ అతిథి గృహంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సమావేశమైంది. ఈ భేటీలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రాణహిత నదిపై తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దుల్లో నిర్మించతలపెట్టిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యత, ముంపు ప్రాంతాలు, నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై విస్తృతంగా చర్చించారు.**

**ముంబై, అక్టోబర్ 26 :**

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరిస్తూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతతో పాటు అక్కడి గిరిజనులు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను మహారాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. అపారమైన సహజ వనరులు, సాంస్కృతిక వారసత్వం ఉన్నప్పటికీ ఈ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిందని వివరించారు. సాగునీరు, తాగునీటి సదుపాయాల కొరతతో స్థానిక ప్రజలు దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 1975 అక్టోబర్ 6న అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, మహారాష్ట్రకు చెందిన ఎస్.బి. చవాన్ మధ్య కుదిరిన ఒప్పందం నుంచి ఇప్పటివరకు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు కోసం వివిధ దశల్లో జరిగిన ప్రయత్నాలను వివరించారు. దాదాపు ఐదు దశాబ్దాలుగా ప్రతిపాదనలు, చర్చలు కొనసాగుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో పురోగతి సాధించలేకపోయామని పేర్కొన్నారు. 2016లో తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 148 మీటర్లుగా నిర్ణయిస్తూ ఒప్పందం కుదిరిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు.

2 లో

## సోనియా బయోగ్రాఫీ వివాదాలు



2 లో

## కేసీఆర్ నెక్స్ట్ టార్గెట్ ఢిల్లీనా?



- కేటీఆర్ వ్యాఖ్యలతో రాజకీయ ప్రకంపనలు
- జాతీయ స్థాయిలో కొత్త సమీకరణాలపై చర్చ
- జాతీయ రాజకీయాలపై కేసీఆర్ గురి
- తెలంగాణలో పార్టీకి కొత్త ఊపు ఇచ్చే వ్యూహమా?
- మళ్లీ సీఎం పీఠమే లక్ష్యమా?

3 లో

## విదేశీ యువతులతో వ్యభిచారం



## అర్నాబ్ తుపాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- 27, 28 తేదీల్లో అత్యవసరమైతేనే బయటకు రావాలి
- ఆ తేదీలలో పాఠశాలలు, అంగన్‌వాడీలకు సెలవులు
- లోతట్టు ప్రాంతాల ప్రజలు ముందస్తుగా పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలి
- కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, అక్టోబర్ 26 :**

అర్నాబ్ తుపాను ప్రభావంతో కృష్ణా జిల్లాలో ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం నుంచి 28వ తేదీ వరకు భారీ వర్షాలు, గంటకు 115 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సూచించారు. తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని, ప్రజలు అధికారులకు సహకరించి భద్రతా సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. సోమవారం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, తుపాను ప్రభావం నేపథ్యంలో ప్రజలు వీలైనంతవరకు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని సూచించారు. ఈ నెల 27, 28 తేదీల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించినట్లు తెలిపారు.

...మిగతాది 2 లో

## కూటమిలో నో కాంప్రమైజ్.. చంద్రబాబు అల్టిమేటం!

- మూడు పార్టీల నేతలకు స్పష్టమైన సందేశం
- రెబల్స్, సీట్ల సర్దుబాటుపై కీలక సూచనలు
- స్థానిక ఎన్నికల్లో ఐక్యంగా పనిచేయాలని ఆదేశం



**అమరావతి :**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల వేళ కూటమి రాజకీయాలు కీలక దశకు చేరుకున్నాయి. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మిత్రధర్మం విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాల్సిందేనని తేల్చిచెప్పారు. స్థానిక ఎన్నికలను ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పార్టీ ముఖ్య నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ ముఖ్య నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు స్థానిక ఎన్నికల వ్యూహంపై కీలక సూచనలు చేశారు. కూటమి పార్టీల మధ్య సమన్వయం అత్యంత ముఖ్యమని, ఎక్కడా విభేదాలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో రెబల్స్ పోటీలో ఉండటం, సీట్ల కేటాయింపులపై చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో పార్టీ నేతలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పొత్తులు, రిజర్వేషన్లు, సామాజిక సమీకరణాల కారణంగా కొందరికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కలేదని చంద్రబాబు

...మిగతాది 2 లో

## ఆలయ భద్రతపై ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ఫోకస్

3 లో



▶▶ మొదటిపేజీ తరువాయి

## తుమ్మిడిహెట్టిపై కీలక ముందడుగు!

అయితే, ఈ ఎత్తుతో నిర్మిస్తే తెలంగాణకు అవసరమైన తాగునీరు, సాగునీటి అవసరాలను పూర్తిస్థాయిలో తీర్చడం కష్టమవుతుందని వివరించారు. ప్రస్తుత విద్యుత్ అవసరాలు, పంపింగ్ ఖర్చులు, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులు, ప్రాజెక్టు నిర్వహణ వ్యయాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీటిని గ్రావిటీ ద్వారా తరలించే అవకాశాలకు ప్రాధాన్యం ఇస్తే దీర్ఘకాలంలో నిర్వహణ భారం తగ్గుతుందని వివరించారు. ఈ నేపథ్యంలో బ్యారేజీ ఎత్తును 152 మీటర్లకు పెంచడం సాంకేతికంగా, ఆర్థికంగా ప్రయోజనకరమైన ప్రత్యామ్నాయమని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. మహారాష్ట్రలో బ్యారేజీ కారణంగా ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. మహారాష్ట్రలో అమల్లో ఉన్న భూసేకరణ నిబంధనలు, పరిహార విధానాలకు అనుగుణంగా రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు.

సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను ప్రస్తావించారు. పూర్వ హైదరాబాద్ సంస్థానంతో సరిహద్దు ప్రాంతాలకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు. కొమురం భీమ్ సాగించిన జల్, జంగిల్, జమీన్ పోరాటాన్ని ప్రస్తావిస్తూ ఆదిలాబాద్ గిరిజనులు, ఆదివాసీల జీవితాల్లో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడంతో పాటు ఆర్థిక అవకాశాలను మెరుగుపరచడానికి ఇరు రాష్ట్రాలు కలిసి పనిచేయాలని కోరారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత రక్షణ, పౌర విమానాశ్రయ సదుపాయం అందుబాటులోకి వస్తే తెలంగాణతో పాటు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకూ ప్రయోజనం కలుగుతుందని వివరించారు. రవాణా సౌకర్యాలు, వాణిజ్యం, ఆర్థిక కార్యకలాపాలు అభివృద్ధి చెందేందుకు అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదని, రెండు రాష్ట్రాల మధ్య అభివృద్ధి సంబంధాలను బలోపేతం చేసే వారధిగా నిలుస్తుందని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. గిరిజనుల సంక్షేమం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టుకు సహకరించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు.

తెలంగాణ ప్రతిపాదనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణతో తమకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికి పరస్పర సహకారం అవసరమని పేర్కొన్నారు. బ్యారేజీ ఎత్తు పెంపు ప్రతిపాదనను పునఃపరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అయితే, మహారాష్ట్ర ప్రజలకు, వ్యవసాయ భూములకు ప్రతికూల ప్రభావం కలగకుండా అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో అధికారుల కమిటీని ఏర్పాటు చేసి అధ్యయనం చేపట్టాలని ఫడ్నవీస్ ప్రతిపాదించారు. బ్యారేజీ ఎత్తు పెంపు వల్ల కలిగే ప్రభావం, నీటి లభ్యత, ముంపునకు గురయ్యే భూముల విస్తీర్ణం, రైతులకు చెల్లించాల్సిన పరిహారం, పర్యావరణ అంశాలను కమిటీ పరిశీలించనుంది. అవసరమైతే ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను కూడా అధ్యయనం చేయాలని సూచించారు. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) పరిధిలో చేపట్టాల్సిన సాంకేతిక అధ్యయనాలు కూడా కొనసాగుతాయని పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల అధికారులు, సాంకేతిక నిపుణులు పరస్పరం సంప్రదింపులు జరిపి తదుపరి సమావేశాలు, కాలపరిమితులు, కార్యాచరణ ప్రణాళికపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపుపై చర్చలు సానుకూల దిశగా సాగడం తెలంగాణ సాగునీటి రంగానికి ప్రాధాన్యమైన పరిణామంగా భావిస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సాగు, తాగునీటి సదుపాయాల మెరుగుదలకు ఈ ప్రాజెక్టు ఎంతవరకు దోహదపడుతుందన్నది కీలకంగా మారింది. అయితే, మహారాష్ట్రలో ముంపు ప్రభావం, నీటి లభ్యత, సాంకేతిక సాధ్యాసాధ్యాలు, పరిహారం వంటి అంశాలపై అధ్యయనం పూర్తయి, ఇరు రాష్ట్రాల మధ్య తుది అంగీకారం కుదిరిన తర్వాతే ప్రాజెక్టు తదుపరి దశలపై స్పష్టత రానుంది. దశాబ్దాలుగా కొనసాగుతున్న నిరీక్షణకు పరిష్కారం లభిస్తుందా? తుమ్మిడిహెట్టి తెలంగాణ సాగునీటి అవసరాలను తీర్చే దిశగా ముందుకు సాగుతుందా? అన్నది అధికారుల కమిటీ అధ్యయనం, తదుపరి చర్చలపై ఆధారపడి ఉంది.

## కూటమిలో నో కాంప్రమైజ్.. చంద్రబాబు..

వివరించినట్లు సమాచారం. పార్టీ కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని, అర్హులైన వారికి నామినేటెడ్ పదవుల ద్వారా అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. 2024 ఎన్నికల్లో కూటమికి ప్రజలు అద్భుత విజయాన్ని అందించారని చంద్రబాబు గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ విషయాలను ప్రజలకు వివరించాలని నేతలకు సూచించారు. 'చెప్పాం-చేస్తున్నాం' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పనితీరు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, ప్రజలకు అందుతున్న సేవలు, వివిధ వర్గాలకు చేకూరుతున్న ప్రయోజనాలను వివరించాలని పేర్కొన్నారు.

కేంద్రం, రాష్ట్రం, స్థానిక స్థాయిల్లో కూటమి ప్రభుత్వాల మధ్య సమన్వయం ఉంటే అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థంగా అమలు చేయవచ్చని చంద్రబాబు వివరించారు. ఈ సమన్వయం వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను ఉదాహరణలతో వివరించాలని నేతలకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రజలకు చేరవేయడంలో కూటమి నాయకులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. అగ్రనేతల నుంచి క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరి పనితీరును నమోదు చేస్తున్నామని పేర్కొన్నట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తోందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి, ప్రతి వర్గానికి ప్రయోజనం చేకూరేలా కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో పార్టీ కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య కార్యకర్తలు వారధిగా నిలవాలని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సమన్వయం, రెబల్స్ సమస్య, సీట్ల సర్దుబాటు అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ పరిస్థితుల్లో మూడు పార్టీల నేతలు ఐక్యంగా పనిచేయాలన్న చంద్రబాబు సందేశం రాజకీయంగా ప్రాధాన్యం పొందింది. ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లడంపై కూటమి దృష్టి సారించింది.

## అర్నాబ్ తుపాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే సమయంలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించవద్దని, చెట్ల కింద నిలబడవద్దని, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, ముంపు ప్రభావిత ప్రాంతాలు, కచ్చా ఇళ్లలో నివసించే ప్రజల భద్రత కోసం 273 పునరావాస కేంద్రాలను సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది ముందస్తుగా తరలివెళ్లాలని సూచించినప్పుడు ప్రజలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. తుపాను సమయంలో పునరావాస కేంద్రాలకు తరలివెళ్లడంలో జాప్యం చేయడం వల్ల ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. బలమైన గాలుల కారణంగా చెట్లు కూలి రహదారులకు అంతరాయం కలిగే అవకాశం ఉన్నందున వాటిని తక్షణమే తొలగించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అవసరమైన చోట్ల వినియోగించేందుకు పవర్ సా యంత్రాలు, జేసీబీలను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి సబ్‌స్టేషన్ వద్ద అవసరమైన విద్యుత్ స్తంభాలు, కండక్టర్లు, నైపుణ్యం కలిగిన సిబ్బందిని అందుబాటులో ఉంచామని వివరించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. భారీ వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడం, రోడ్లపై వరద నీరు ప్రవహించడం, రహదారులపై రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. ప్రమాదకర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను గమనించాలని, నీరు ప్రవహిస్తున్న రహదారులను దాటేందుకు ప్రయత్నించవద్దని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వరద ప్రవాహంలో కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ప్రజలకు సూచించారు. తుపాను పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు జిల్లా, డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు అత్యవసర సమాచారం, సహాయం కోసం కింది నంబర్లను సంప్రదించవచ్చని వెల్లడించారు.

# సోనియా బయోగ్రాఫీ వివాదాలు

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు.. రాజ్యసభ సభ్యురాలు సోనియాగాంధీ తన సుదీర్ఘ రాజకీయ చరిత్ర.. జీవిత ప్రయాణంలో అనుభవాలను ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో ఆమె ఒక ఆత్మకథ కూడా రాశారు. దానికి బిలాంగింగ్ జర్నీ ఆఫ్ లవ్ పేరు పెట్టారు. ఈ పుస్తకాన్ని వచ్చే నెల 10వ తేదీన విడుదల చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో సోనియాగాంధీ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్ట్ చేశారు. కేంబ్రిడ్జిలోని ఒక చిన్న గ్రీక్ రెస్టారెంట్లో సోనియా గాంధీ, రాజీవ్ గాంధీకి మధ్య ప్రేమ ప్రయాణం మొదలైంది. నాడు వారిద్దరు అక్కడ తరచుగా కలుసుకునేవారు. ఎన్నో తీపి జ్ఞాపకాలు.. ఎన్నో మధురమైన స్మృతులు.. నవ్వులు.. కలిసి ఆరగించిన పదార్థాలు.. వీటికి సంబంధించిన పూర్తి వివరాలను సోనియా గాంధీ తన ఆత్మకథలో ప్రస్తావించారు. ఒక ఉద్వేగ భరితమైన వీడియోను.. అప్పటి ఫోటోలను సోనియా బయట పెట్టారు. ఈ పుస్తకాన్ని దాదాపు 554 పేజీలతో రూపొందించారు సోనియాగాంధీ.. మనదేశంలో హార్పర్ కాలిన్స్ ఇండియా.. ఇంటర్నేషనల్ లెవెల్ లో ప్రఖ్యాత ఆల్ఫ్రెడ్ ఎ. నాఫ్ పబ్లిక్ సంస్థలు ఈ పుస్తకాన్ని ప్రచురించాయి. సెకండ్ వరల్డ్ వార్ తర్వాత ఇటలీలో సోనియాగాంధీ బాల్యం మొదలైంది. 1965 లో కేంబ్రిడ్జ్‌లో విద్యార్థిగా ఆమె చేరినప్పుడు రాజీవ్ గాంధీతో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమకు దారితీసింది. అనంతరం వారిద్దరు తమ బంధాన్ని పెళ్లితో మరింత పదిలం చేసుకున్నారు. రాజీవ్ గాంధీతో ఉన్న స్మృతులను.. జ్ఞాపకాలను ఎంతో భావోద్వేగమైన విధానంలో సోనియాగాంధీ ఈ పుస్తకంలో పొందుపరిచారు.. ముఖ్యంగా భారతీయ సంస్కృతికి ఎటువంటి సంబంధం లేకుండా.. ఒక విదేశీ యువతీ దేశంలో అడుగుపెట్టడం.. నెహ్రూ.. గాంధీ కుటుంబాలలో కోడలిగా.. ముఖ్యమైన వ్యక్తిగా ఇమిడిపోవడం వంటి విషయాలను ఆమె అక్షరీకరణ చేశారు. కేవలం తమ ప్రేమకు సంబంధించిన వ్యవహారాలను మాత్రమే ఇందులో సోనియాగాంధీ ప్రస్తావించలేదు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో నెహ్రూ కుటుంబం పడిన ఇబ్బందులు.. గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు.. దేశ రాజకీయాలలో ఈ రెండు కుటుంబాలు పోషించిన పాత్ర వంటి వాటిపై ఈ పుస్తకంలో సోనియాగాంధీ వివరించారు. 1984లో ఇందిరాగాంధీ హత్యకు గురి కావడం.. 1991లో రాజీవ్ గాంధీ దుర్మరణం చెందడం వంటి దారుణాలు జరిగినప్పుడు తాను ఎదుర్కొన్న విషాదం.. అనుభవించిన మానసిక వేదనను సోనియాగాంధీ ఈ పుస్తకంలో ప్రస్తావించారు. తన కళ్ళ ముందు రక్త సంబంధాలు విచ్చిన్నం కావడం.. పిల్లలు రాహుల్.. ప్రియాంకను




చూసుకుంటూ.. ఒంటరిగా ఆమె సాగించిన రాజకీయ ప్రయాణాన్ని ఇందులో ప్రస్తావించినట్టు తెలుస్తోంది. సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీకి అత్యధిక కాలం అధ్యక్షురాలిగా పని చేశారు. 1990 చివరి కాలంలో రాజకీయాల్లోకి సోనియా గాంధీ బలవంతంగా వచ్చారు. ముఖ్యంగా 2004లో యూపీఏ అధికారంలోకి వచ్చినప్పుడు.. ప్రధానమంత్రి పదవిని చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ.. దానిని తిరస్కరించిన విధానం.. మన్మోహన్ సింగ్ ఎంపిక.. రెండు పర్యాయాలు కేంద్రంలోకి అధికారంలోకి రావడం.. కీలకమైన సమాచార హక్కు చట్టం.. ఉపాధి వంటి పథకాలను అమలు చేయడం మట్టి విషయాలను సోనియాగాంధీ ఇందులో ప్రస్తావించారు. ఇక ఈ పుస్తకం ప్రచురణకు ముందు పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ తో వచ్చిన వివాదాలు.. మధ్యలోకి హార్పర్ కాలిన్స్ సంస్థ రావడం.. వంటి పరిణామాలు ఈ పుస్తకానికి మరింత ప్రచారం తీసుకొచ్చాయి.. సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్.. ఏ జర్నీ ఆఫ్ లవ్' నవంబర్ 10వ తేదీన విడుదల కానుంది.. అయితే బుక్ రిలీజ్ అయిన తర్వాత దేశ రాజకీయాలలో ఎటువంటి మార్పులు చోటు చేసుకోబోతాయో చూడాల్సి ఉంది. ఇంతలోనే వారందరికీ షాక్ ఇస్తూ భారత్‌లో తాము ఆ గ్రంథాన్ని ప్రచురించటం లేదని 'పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా' సంస్థ శుక్రవారం ప్రకటించింది. పుస్తకంలో కొన్నిచోట్ల తాము సూచించిన మార్పులు చేసేందుకు రచయిత (సోనియాగాంధీ) అంగీకరించలేదని, అందువల్లే భారత్‌లో ఆ గ్రంథం ప్రచురణ బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు వెల్లడించింది. 'గ్రంథంలోని అంశాల వాస్తవికతను పరిశీలించి రచయితకు పలు సూచనలు ఇవ్వటం పబ్లిషర్‌గా మా బాధ్యత. ప్రచురణ ప్రక్రియలో ఇది సాధారణ అంశం' అని పేర్కొంది పెంగ్విన్ సంస్థ ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ భగ్గుమంది. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, భావప్రకటనా స్వేచ్ఛను ఆ సంస్థ చంపేసిందని కాంగ్రెస్ నేత, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ మండిపడ్డారు. 'సోనియాగాంధీ ఆత్మకథ గ్రంథాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచురించేందుకు పెంగ్విన్ రాండమ్ కంపెనీ సిద్ధంగా ఉంది. కానీ, భారత్‌లో దాని అనుబంధ సంస్థ అయిన పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా మాత్రం ఆ గ్రంథంలో మార్పులు చేయాలని కోరుతోంది. అందుకు కారణమేంటి? ఆ సంస్థ ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గింది? త్యాగం, నిబద్ధతకు సోనియాగాంధీ జీవితం ఉదాహరణ. దేశానికి ఆమె అసాధారణ సేవ చేశారు. అలాంటి గొప్ప నాయకురాలి ఆత్మకథను రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ప్రచురించకుండా తప్పుకోవటం భావప్రకటనా స్వేచ్ఛను హత్యచేయటమే. నరేంద్రమోదీ పాలనలో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించటం, మోదీ పాలన, ఆరెస్సెస్ కు సంబంధించి ఎడిటోరియల్‌లోని అంశాలను తొలగించాలని పెంగ్విన్ ఇండియా కోరింది. ఆ అంశాలను తొలగించేలా చూడాలని మోదీ ప్రభుత్వం పబ్లిషర్‌పై ఒత్తిడి తెచ్చిందా?' అని గెహ్లోత్ ప్రశ్నించారు. పెంగ్విన్ సంస్థ నిర్ణయం ఆందోళనకరమని మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ అన్నారు. ఆరెస్సెస్‌పై గ్రంథాలు ప్రచురించిన పెంగ్విన్ సంస్థ.. సోనియా ఆత్మకథ ప్రచురణ నుంచి తప్పుకోవటానికి చూపిన కారణం బలంగా లేదని లోక్‌సభలో కాంగ్రెస్ ఉపనేత గౌరవ్ గొగోయ్ విమర్శించారు. కాంగ్రెస్ విమర్శలను బీజేపీ తిప్పికొట్టింది. సోనియాగాంధీ తన జ్ఞాపకాలు, అనుభవాలను పుస్తక రూపంలో తెస్తున్నప్పుడు.. వాటిలో కొన్ని కల్పనలు కూడా ఉండవచ్చు కదా? అని బీజేపీ నేత అమిత్ మాలవీయ ప్రశ్నించారు. వాటిని సరిచూసుకోవాలని పబ్లిషర్ చెప్పటంలో తప్పేముందని నిలదీశారు.

# కేసీఆర్ నెక్స్ట్ టార్గెట్ ఢిల్లీనా?

- **కేటీఆర్ వ్యాఖ్యలతో రాజకీయ ప్రకంపనలు**
- **జాతీయ స్థాయిలో కొత్త సమీకరణాలపై చర్చ**
- **జాతీయ రాజకీయాలపై కేసీఆర్ గురి**
- **తెలంగాణలో పార్టీకి కొత్త ఊపు ఇచ్చే వ్యూహమా?**
- **మళ్లీ సీఎం పీఠమే లక్ష్యమా?**

**✍ జయభేరి, హైదరాబాద్ :**



తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించబోతున్నారా? దేశ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేపనున్నారా? ప్రస్తుతం తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఈ ప్రశ్నలు చర్చనీయాంశంగా మారాయి. కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించబోతున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తిని పెంచాయి. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి, మరోవైపు కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష కూటమి మధ్య రాజకీయ పోటీ కొనసాగుతున్న నేపథ్యంలో, ప్రాంతీయ పార్టీల పాత్రపై మరోసారి చర్చ మొదలైంది. ఈ పరిస్థితుల్లో జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలను సమన్వయం చేసే ప్రయత్నాలకు కేసీఆర్ నాయకత్వం వహిస్తారా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి రాష్ట్ర రాజకీయాల వరకు తనదైన వ్యూహాలతో ముందుకు సాగిన కేసీఆర్‌కు జాతీయ రాజకీయాలపై కూడా గతంలో ఆసక్తి ఉంది. ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చి జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ఏర్పాటు చేయాలనే ఆలోచనను గతంలోనూ ఆయన ప్రస్తావించారు. అయితే, ఆ ప్రయత్నాలు ఆశించిన స్థాయిలో రాజకీయ బలాన్ని సాధించలేకపోయాయి. ఇప్పుడు మరోసారి కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో క్రియాశీలమవుతారన్న ప్రచారం తెరపైకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వ విధానాలు, రాష్ట్రాల హక్కులు, సమాఖ్య వ్యవస్థ, ప్రాంతీయ ఆత్మగౌరవం వంటి అంశాల ఆధారంగా ఇతర ప్రాంతీయ పార్టీలతో సంబంధాలు బలోపేతం చేసుకునే అవకాశాలపై చర్చ సాగుతోంది. అయితే, దీనిపై బీఆర్ఎస్ నుంచి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాల్సి ఉంది.

జాతీయ రాజకీయాల్లో బీజేపీ, కాంగ్రెస్ ప్రధాన శక్తులుగా కొనసాగుతున్నప్పటికీ, వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. రాష్ట్రాల ప్రయోజనాలు, నిధుల కేటాయింపులు, సమాఖ్య హక్కులు, వ్యవసాయం, సంక్షేమం వంటి అంశాలపై ప్రాంతీయ పార్టీలకు ఉమ్మడి అభిప్రాయాలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెసేతర, బీజేపీయేతర పార్టీల మధ్య సమన్వయానికి కేసీఆర్ ప్రయత్నిస్తారా? ప్రాంతీయ నాయకులను ఒకే వేదికపైకి తీసుకురాగలరా? అనే ప్రశ్నలు రాజకీయ చర్చల్లో వినిపిస్తున్నాయి. అయితే, జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ కూటమి బలపడాలంటే కేవలం నాయకత్వం సరిపోదు. ఆయా పార్టీల మధ్య విధానపరమైన ఏకాభిప్రాయం, రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో సమన్వయం, ఎన్నికల వ్యూహంపై స్పష్టత అవసరం.

2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ తిరిగి రాజకీయంగా బలపడేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తారన్న ప్రచారం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచే అంశంగా మారవచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కేడర్‌ను సమాయత్తం చేయడం బీఆర్ఎస్‌కు కీలకంగా మారింది. జాతీయ రాజకీయాల్లో కేసీఆర్ పాత్రపై చర్చను ముందుకు తీసుకెళ్లడం ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తల్లో కొత్త ఆశలు కల్పించే అవకాశం ఉంది. అయితే, ఇది పార్టీ వ్యూహంలో భాగమా? లేక జాతీయ రాజకీయాలపై కేసీఆర్‌కు ఉన్న ఆసక్తికి సంబంధించిన సంకేతమా? అనేది స్పష్టత రావాల్సి ఉంది.

కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష బీఆర్ఎస్ శ్రేణుల్లో కొనసాగుతుండగా, జాతీయ రాజకీయాల్లో ఆయన పాత్రపై వస్తున్న ఊహాగానాలు రాష్ట్ర రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది మరో ప్రశ్న. జాతీయ స్థాయిలో చురుకుగా వ్యవహరించడం, తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడం రెండింటినీ సమన్వయం చేయగలరా? అన్నది కాలమే నిర్ణయించాలి. ప్రస్తుతం కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి అధికారికంగా తిరిగి ప్రవేశిస్తున్నట్లు నిర్ధారించే స్పష్టమైన కార్యాచరణ వెలువడలేదు. అందువల్ల కేటీఆర్ వ్యాఖ్యలను రాజకీయ సంకేతాలుగా చూడాలా? లేక భవిష్యత్ వ్యూహానికి ముందస్తు సూచనగా భావించాలా? అన్నది చర్చనీయాంశంగానే ఉంది.

మొత్తంగా కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో మళ్లీ కీలక పాత్ర పోషిస్తారన్న ప్రచారం బీఆర్ఎస్ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రాంతీయ పార్టీలను ఏకం చేసే ప్రయత్నం, జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటు, తెలంగాణలో పార్టీ పునరుద్ధరణ.. ఈ మూడు అంశాలు భవిష్యత్ రాజకీయ పరిణామాల్లో కీలకం కానున్నాయి. అయితే, రాజకీయ ప్రకటనలు కార్యరూపం దాల్చాలంటే ఇతర పార్టీల మద్దతు, స్పష్టమైన కార్యాచరణ, నిరంతర రాజకీయ చొరవ అవసరం. కేసీఆర్ నిజంగానే జాతీయ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడతారా? లేక ఈ ప్రచారం తెలంగాణలో బీఆర్ఎస్ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని అందించే రాజకీయ పరిణామంగానే మిగిలిపోతుందా? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

## నిషేధిత చైనీస్ మంజా ముఠా గుట్టురట్టు

- **దాడిలో ₹1.89 లక్షల విలువైన నిషేధిత చైనీస్ మంజాను స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్**



**✍ జయభేరి, రాజేంద్రనగర్:**

నిషేధిత చైనీస్ మంజాతో విక్రయాలు సాగిస్తున్న ముఠా గుట్టురట్టు - ముగ్గురు నిందితుల అరెస్ట్, ₹1,89,000/ విలువైన మంజా మరియు సెల్ ఫోన్లు స్వాధీనం. మరిన్ని కనుగొనండి ఛానెల్స్ చూడండి వార్తలు చదవండి చూడు వ్యాపార సలహాలు రాజేంద్రనగర్ జోన్ టాస్క్ ఫోర్స్ బృందం మరియు కాలాపత్తర్ పోలీసులు జరిపిన ఉమ్మడి దాడిలో భారీ ఎత్తున నిషేధిత చైనీస్ మంజా (సింథటిక్ దారం) విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు ₹1,89,000/ విలువైన చైనీస్ మంజా బాబిన్లు, లచ్చాలు, 3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాలు: కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోల్డెన్ జూబ్లీ స్కూల్ సమీపంలో 25102026న లభించిన పక్కా సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ మరియు కాలాపత్తర్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నిషేధిత సింథటిక్ చైనీస్ మంజాను విక్రయిస్తున్న మహమ్మద్ కలీమ్ (తద్బన్), మహమ్మద్ యూనస్ (తద్బన్), ఫహదుల్లా ఖాన్ (ఖాజీపురా) అనే ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో తేలిన విషయాలు: ప్రధాన నిందితుడు మహమ్మద్ కలీమ్ మూడేళ్ల క్రితం ఫలక్‌నుమాలోని ఒక పతంగి షాపులో పనిచేస్తున్న సమయంలో చైనీస్ మంజా అమ్మకాల ద్వారా వచ్చే భారీ లాభాల గురించి తెలుసుకున్నాడు. ఆ ఉద్యోగం వదిలేసిన తర్వాత, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఉత్తర ప్రదేశ్‌లోని జబల్‌పూర్‌కు చెందిన 'విక్కీ' అనే వ్యక్తితో పరిచయం ఏర్పర్చుకున్నాడు. మరిన్ని కనుగొనండి జీవితశైలి చిట్కాలు వార్తలు చదవండి సినిమా టిక్కెట్లు నిందితుడు మహమ్మద్ కలీమ్ ఫోన్‌పే వంటి ఆన్‌లైన్ పేమెంట్ యాప్‌ల ద్వారా విక్కీకి డబ్బులు పంపిస్తూ, కొరియర్ సేవల ద్వారా చైనీస్ మంజాను ఆర్డర్ చేసేవాడు. ఆ తర్వాత కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సొంతంగా పతంగి వ్యాపారం ప్రారంభిస్తూ, స్థానిక వ్యాపారులకు ఈ నిషేధిత చైనీస్ మంజాని సప్లై చేయడం ప్రారంభించాడు.

అరెస్టయిన నిందితుల వివరాలు: 1. మహమ్మద్ కలీమ్ (27), తండ్రి: మహమ్మద్ దస్తగిర్, వృత్తి: పతంగి వ్యాపారం, నివాసం: జామియా మసీదు దగ్గర, తద్బన్, హైదరాబాద్. (ఈతనిపై గతంలో కూడా కాలాపత్తర్ పీఎస్‌లో కేసు నమోదు చేయబడింది Cr No. 17/2026). 2. మహమ్మద్ యూనస్ (51), తండ్రి: మహమ్మద్ మౌజ్జార్ ఖాన్, వృత్తి: స్కూల్ బ్యాగ్స్ కుట్టడం, నివాసం: తద్బన్, హైదరాబాద్. 3. ఫహదుల్లా ఖాన్ (24), తండ్రి: అన్వర్ ఉల్లా ఖాన్, వృత్తి: డెలివరీ బాయ్, నివాసం: ఫతే దర్వాజా, ఖాజీపురా, హైదరాబాద్. పరారీలో ఉన్న నిందితుడు: 4. విక్కీ (ప్రధాన సప్లయర్), నివాసం: జబల్‌పూర్, ఉత్తర ప్రదేశ్. మరిన్ని కనుగొనండి సంగీత సేవలు ఆరోగ్య చిట్కాలు భక్తి సేవలు స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు: సింథటిక్ చైనీస్ మంజా బాబిన్లు: 140 సింథటిక్ చైనీస్ మంజా లచ్చాలు: 100 మొబైల్ ఫోన్లు: 03 మొత్తం అంచనా విలువ: ₹1,89,000/ అరెస్టయిన నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కాలాపత్తర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించడమైనది.

**ప్రజలకు హైదరాబాద్ నగర పోలీసు విజ్ఞప్తి:** నగరంలో నిషేధిత చైనీస్ మంజా అమ్మకం, నిల్వ, రవాణా లేదా వినియోగానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే 112 నంబర్‌కు లేదా హైదరాబాద్ సిటీ పోలీస్ హెల్ప్‌లైన్లకు తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి. చైనీస్ మంజా వాడకం వల్ల మనుషులకు, పక్షులకు మరియు మూగజీవులకు ప్రాణాంతక ప్రమాదాలు జరుగుతాయి కాబట్టి, సృజనాత్మక నగర భద్రతలో భాగంగా ప్రజలు చైనీస్ మంజా వినియోగాన్ని పూర్తిగా నివారించాలని కోరడమైనది.

## ఎక్సైజ్ ఎస్టీఎఫ్ దాడి..

- **ఎండీఎంఏ పట్టివేత**
- **దాడి చేసి 4.45 గ్రాముల ఎండీఎంఏ, పోలో కారుతో ఓ నిందితుడిని అరెస్ట్**

**✍ జయభేరి, కొండాపూర్:**

వృత్తి ఫోటోగ్రాఫర్ వీడియోగ్రఫీ. తీరిక సమయాల్లో అధిక సంపాదన కోసం డ్రగ్స్ అమ్మకానికి పాల్పడుతున్న టీం ను ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ బీ టీం సిఐ రమేష్ సిబ్బంది కలిసి పట్టుకున్నారు. ఖాజాగూడ నానక్‌రామ్‌గూడ సర్వీస్ రోడ్డు వద్ద కారులో MDMA డ్రగ్స్ ఉంచుకుని వినియోగదారులకు విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న ఒక నిందితుడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, అతని వద్ద నుండి 4.45 గ్రాముల MDMA నేరానికి ఉపయోగించిన వోక్స్‌వ్యాగన్ పోలో కారు, చిన్న డిజిటల్ తూకం యంత్రం, 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అధికారుల పర్యవేక్షణ & దాడి ఎస్. రమేష్, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ (CI), STF టీమ్ సంతోష్, ప్రసాద్, ప్రభు, సతీష్, రాహుల్ తనిఖీల్లో పాల్గొన్నారు. సర్వీస్ రోడ్డు వద్ద నిఘా ఉంచి ఎరుపు రంగు వోక్స్‌వ్యాగన్ పోలో కారు వద్ద అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని ఆకుల సాయి రామ్ చుట్టు ముట్టి అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వివరాలు: A1 ఆకుల సాయి రామ్ ను అరెస్టు చేశారు. నిందితుడు ప్రస్తుత నివాసం: మణికొండ, హైదరాబాద్ ఉంటున్నాడు. ఈ కేసులో A2 రామిరెడ్డి మహేష్ రెడ్డి,.A3 తాండ్ర హరిశ్చంద్ర పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొత్తు: MDMA (మత్తు పదార్థం): 4.45 గ్రాములు.. రవాణాకు ఉపయోగించిన కారు: వోక్స్‌వ్యాగన్ పోలో, డిజిటల్ వెయింగ్ మెషిన్: డ్రగ్స్ తూకం వేసి అమ్మే చిన్న ఎలక్ట్రానిక్ త్రాసు (1) మొబైల్ ఫోన్లు (2)ను స్వాధీనం చేసుకున్నారు. A1 (ఆకుల సాయి రామ్) సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో A2 మరియు A3 ల వద్ద నుండి రూ. 25,000/ నగదు చెల్లించి MDMA కొనుగోలు చేశాడు. నగరంలోని యువతకు, కస్టమర్లకు చిన్న డిజిటల్ త్రాసుతో తూకం వేసి గ్రాములకు రూ. 10 వేల లెక్కన ఎక్కువ ధరకు విక్రయించి లాభాలు ఆర్జిస్తున్నాడు. పట్టుబడిన నిందితుడిని, స్వాధీనం చేసుకున్న డ్రగ్స్, కారు, ఇతర సామగ్రిని తదుపరి చట్టపరమైన విచారణ నిమిత్తం కొండాపూర్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ (SHO) కు అప్పగించారు.



## జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- సిపిఎం మండల కార్యదర్శి గడ్డం వెంకటేష్

**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 26:**

నవంబర్ 15 నుంచి 18 వరకు నల్గొండలో జరిగే రైతు సంఘం అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గడ్డం వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం మహాసభల జయప్రదం కోరుతూ యాదగిరిగుట్ట మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి వారి పొట్టకొట్టేందుకు ప్రయత్నిస్తుందని,రైతాంగం ముక్తకంఠంతో ఎదిరించడంతో నల్ల చట్టాలను అమలు చేయకుండా తాత్కాలిక విరమణ ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే రైతుల నడ్డి విరిచే ప్రయత్నం ముమ్మరంగా చేస్తుందని, వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. నల్గొండలో జరిగే రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## డిండి ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలి

- గోలీ మధుసూదన్ రెడ్డి



**జయభేరి, డిండి :**

ఆయకట్టు పరిధిలో సాగు చేసిన వరి పంటలకు నీరు అందక ఎండిపోయే పరిస్థితి నెలకొనడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సుమారు 12 వేల ఎకరాల్లో సాగు చేసిన పంటలను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి డిండి ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు గోలీ మధుసూదన్ రెడ్డి కోరారు. ఈ మేరకు రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తూ వినతిపత్రం సమర్పించారు. అప్పులు చేసి సాగు చేసిన రైతులు నష్టపోకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టి, డిండి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతన్న కన్నీరు తుడవండి ఎండిపోతున్న పంటలను కాపాడండి అన్న నినాదంతో రైతులకు సాగునీరు అందేవరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని గోలీ మధుసూదన్ రెడ్డి తెలిపారు.

## కర్నాటి తన్మై పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో గ్రీజర్ బహుకరణ




**జయభేరి, దేవరకొండ :**

లైన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ, వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కర్నాటి పురుషోత్తం రాజ్యలక్ష్మి కుమార్తె చిరంజీవి తన్మై పుట్టినరోజు సందర్భంగా, దేవరకొండ లోని వృద్ధాశ్రమంలో చలికాలంలో వృద్ధులకు ఇబ్బంది కలగకుండా గ్రీజర్ పంపిణీ చేయడం జరిగినది. మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేయడమైనది. పుట్టినరోజు అనగానే అనవసర ఖర్చులు పెట్టకుండా కేకులు కట్ చేయకుండా పదిమందికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని చిరంజీవి తన్మయికి అందరి ఆశీస్సులు దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మున్ముందు ఉన్నత చదలు చదివి ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ. వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ సభ్యులు తెలియజేసినారు.

# విదేశీ యువతులతో వ్యభిచారం

- ఏకంగా ఫ్యామిలీలు ఉండే అపార్ట్‌మెంట్‌లోనే..
- హైదరాబాద్‌లోని ఓ సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో సాగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యభిచార కార్యకలాపాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఉజ్బెకిస్థాన్‌కు చెందిన ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకోవడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అసలు ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారు?



**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్‌లో వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మాదాపూర్ పరిధిలోని చంద్రనాయక్ తండాలో ఉన్న ఓరియన్ ఎలిగంట్ సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో మాదాపూర్, కూకట్‌పల్లి ఎస్‌వోటీ పోలీసులు కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురు ఉజ్బెకిస్థాన్ మహిళలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మహిళలు సరైన పాస్‌పోర్టు, వీసా పత్రాలు లేకుండా నేపాల్ మీదుగా భారత్‌లోకి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

**ఢిల్లీకి చెందిన వ్యక్తిపై కేసు**

పోలీసుల వివరాల ప్రకారం.. ఢిల్లీకి చెందిన నాయక్ అనే వ్యక్తి విదేశీ మహిళలను హైదరాబాద్‌కు తీసుకొచ్చి వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. చంద్రనాయక్ తండాలోని సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో ఈ వ్యవహారం సాగుతున్నట్లు తేల్చారు. అపార్ట్‌మెంట్‌లోని గది నంబర్ 204లో సోదాలు నిర్వహించి ముగ్గురు ఉజ్బెకిస్థాన్ మహిళలను అదుపులోకి తీసుకున్నారు. అయితే, కొన్ని వివరాల్లో ఫ్లాట్ నంబర్ 201 ప్రస్తావన కూడా ఉంది. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న నాయక్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉండటంతో అతడి కోసం గాలిస్తున్నారు.

**మహిళలను పునరావాస కేంద్రానికి తరలించే చర్యలు**

పోలీసుల అదుపులో ఉన్న ముగ్గురు విదేశీ మహిళలను కోర్టు ముందు హాజరుపరిచి, చట్టపరమైన ప్రక్రియ ద్వారా స్వదేశానికి పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. అవసరమైన సహాయం అందించడంతో పాటు వారిని ఆశ్రయ గృహానికి తరలించి పునరావాసం కల్పించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. ఈ కేసులో ఇతరుల ప్రమేయం ఉందా? మహిళలను హైదరాబాద్‌కు ఎవరు తీసుకొచ్చారు? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**సర్వీస్ అపార్ట్‌మెంట్ నిర్వాహకులకు హెచ్చరిక**

ఈ ఘటన నేపథ్యంలో సర్వీస్ అపార్ట్‌మెంట్లు, ఇతర అద్దె వసతి గృహాల నిర్వాహకులకు పోలీసులు గట్టి హెచ్చరిక జారీ చేశారు. గదులు అద్దెకు ఇచ్చే ముందు అక్కడికి వచ్చే వారి గుర్తింపు కార్డులు, ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించి నమోదు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా ఇలాంటి వ్యవహారాలకు సహకరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**నగర శివారు ప్రాంతాలపైనా నిఘా అవసరం**

హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో బ్యూటీ పార్లర్లు, ఓయో గదులు వంటి వాటి మాటున అక్రమ కార్యకలాపాలు సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కేపీహెచ్‌బీ పరిసరాల్లో ఇలాంటి వ్యవహారాలపై నిఘా పెంచాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు సామాజిక మాధ్యమాల ద్వారా యువతను ఆకర్షిస్తూ, డబ్బు ఆధారంగా మహిళలను సరఫరా చేసే ముఠాలు ఉన్నాయనే ఆరోపణలూ ఉన్నాయి. అయితే, వీటిని నిర్ధారించాల్సి ఉంది. పోలీసులు అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు పెంచి, ఇలాంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆలయ భద్రతపై ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ఫోకస్

- ఆలయ ఈవో,ఎస్పీఎఫ్ సమీక్ష

**జయభేరి, యాదగిరిగుట్ట :**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ భద్రతపైన యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ సోమవారం సమీక్షించారు. యాదగిరిగుట్ట ఆలయానికి వచ్చే భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని...సీసీ కెమెరాల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ జరపాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. యాదగిరిగుట్ట ఆలయ భద్రతపై ఆలయ ఈఓ భవానీ శంకర్,ఎస్పీఎఫ్ అధికారులతో కలిసి ఈఓ కార్యాలయంలో ఎస్పీ ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. యాదగిరిగుట్ట ఆలయానికి వచ్చే భక్తుల భద్రత,నేరాల నివారణ,భద్రతా ఏర్పాట్ల పటిష్టత పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ యాదగిరిగుట్టలోని కల్యాణకట్ట,పుష్కరిణి గుండం ప్రాంతాలను సందర్శించి అక్కడి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి,అన్ని కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కీలకమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, నిరంతర నిఘా, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పర్యవేక్షణ, భద్రతా తనిఖీలను మరింత పటిష్టం చేయాలని సూచించారు. యాదగిరిగుట్ట ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్,ఎస్పీఎఫ్,ఆలయ అధికారుల మధ్య సమన్వయంతో పనిచేయాలని,నేరాల నివారణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలయ ఈఓ భవానీ శంకర్, యాదాద్రి డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు,ఎస్పీఎఫ్ ఆర్ ఐ శేషగిరి రావు,సీఐ శంకర్, ఆర్ఐ శ్రీనివాస్,ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రక్తదానం.. ప్రాణదానంతో సమానం!

- షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ

**జయభేరి, షాద్‌నగర్, అక్టోబర్ 26 :**



రక్తదానం అనేది ఒకరి ప్రాణాలను కాపాడటమే కాకుండా, ఆపదలో ఉన్న కుటుంబానికి కొండంత అండగా నిలిచే గొప్ప మానవతా సేవ అని షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ అన్నారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎవరి ప్రాణాలూ ప్రమాదంలో పడకూడదని, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. డీసీపీ శిరీష ఆదేశాల మేరకు, షాద్‌నగర్ పట్టణ సీఐ సీతారాం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... రక్తదానం చేయడం వల్ల అత్యవసర చికిత్స పొందుతున్న రోగులకు, ప్రమాదాల్లో గాయపడిన వారికి, ఇతర వైద్య అవసరాలు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. మనం చేసే చిన్న సహాయం మరొకరి జీవితంలో వెలుగులు నింపుతుందని, రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకోవడంతో పాటు, ఆరోగ్యంగా ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు.

**యువతలో సేవాభావం అభినందనీయం**

షాద్‌నగర్ పోలీస్ డివిజన్‌తో పాటు కొత్తూరు, నందిగామ, కేశంపేట, కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండలాలు, షాపూర్ ప్రాంతాల నుంచి యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమని ఏసీపీ పేర్కొన్నారు. సమాజంలో మానవతా విలువలను పెంపొందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ ప్రజాసేవలో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి, వార్డు సభ్యుడు మొగుటం కుమార్, మాజీ ఉప సర్పంచ్ వేముల యాదయ్య, వెంకటయ్య గౌడ్, శ్రీకాంత్, రాములు,తదితరులు పాల్గొన్నారు.





## తిరుమలలో వెంకన్న మొక్కులు తీర్చుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే

**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 26:**

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని,తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి, సంక్షేమ రంగాలలో మరింత ముందుకు సాగాలని కలియుగ వైకుంఠం శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదేవుణ్ణి ప్రార్థించారు. శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని ఆలేరు ఎమ్మెల్యే మొక్కులు తీర్చుకు న్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య అన్యోన్యత, సోదర భావం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

**ఎల్ నినో నుంచి కాపాడాలి..**

పసిఫిక్ మహా సముద్రంలో ఏర్పడిన ఎల్ నినో ప్రభావం తొలగిపోవాలని కోరారు. తుఫానుల కారణంగా సమృద్ధిగా వర్షాలు కురవాలని..రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రజలందరికీ ప్రకృతి అనుకూలించి ఉభయ రాష్ట్రాలు పాడి పంటలతో కళకళలాడాలని శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఎమ్మెల్యే వెంట శ్రీ స్వామివారిని దర్శించుకుని పూజలు చేసిన వారిలో యాదగిరిగుట్ట పిఏసిఎస్ చైర్మన్ చీర శ్రీశైలం, సైదాపురం గ్రామ ఉపసర్పంచ్ దుబ్బాల వెంకట్ రెడ్డి,శిఖ ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల కమిటీని పునరుద్ధరించాలి



**జయభేరి, యాదాద్రి భువనగిరి :**

దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల కమిటీని పునరుద్ధరించి నూతన కమిటీని నియమించాలని యాదాద్రి భువనగిరి జిల్లా దివ్యాంగుల పరిరక్షణ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం సభ్యులు మాట్లాడుతూ గతంలో ఇష్టానుసారంగా దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల కమిటీని నియమించారని,అర్హత లేని వ్యక్తుల చేతుల్లో కమిటీ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కమిటీని పునరుద్ధరించి అర్హులైన వారిని కమిటీ సభ్యులుగా నియమించాలని,అర్హత లేని వ్యక్తులను కమిటీలో నియమించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతే కాకుండా యాదాద్రి భువనగిరి జిల్లా ఉన్న దివ్యాంగుల బ్యాగ్‌లాగ్ పోస్టుల వివరాలు సేకరించి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు కొడిదెల నరేష్, ధరణికోట నరసింహ, సుర్పంగ ప్రకాశ్, బందారు శివ కుమార్, ఎర్ర వీరయ్య, Sk షబ్బీర్, మచ్చ ఉపేందర్, సింగారం రమేష్, కొత్త లలిత,పాక వెంకటేశ్, కేతవత్ మురళి నాయక్, జాగిల్లాపురం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులు విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- యాదగిరిగుట్ట పీఎస్‌ను తనిఖీ చేసిన ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్



**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 26:**

ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ,నేరాల నియంత్రణకు సమర్థవంతంగా పనిచేయాలని,విధుల పట్ల పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ సూచించారు. సోమవారం యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్‌ను ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ పుస్తకం,వివిధ రికార్డులను పరిశీలించి,పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట స్టేషన్‌లోని వివిధ విభాగాల పనితీరును పరిశీలించడంతో పాటు, అనుమానిత వ్యక్తుల రికార్డులు, రౌడీ షీట్లను తనిఖీ చేశారు. నేర నియంత్రణకు సంబంధించి పోలీసుల నిఘాను మరింత పటిష్టం చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసు విధుల నిర్వహణ, ఎదురవుతున్న సమస్యలు, పోలీస్ స్టేషన్ పనితీరు తదితర అంశాలపై తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణతో పాటు పరిసరాలను పరిశీలించి,పరిశుభ్రతను పాటిస్తూ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ నేరాల నియంత్రణకు సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. ఆయన వెంట యాదాద్రి డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్‌నాయుడు,సీఐలు, ఎస్సైలు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అయోధ్యపూరి తండకు జాతీయ గుర్తింపు

- ఉత్తమ సర్పంచ్ అవార్డుకు గోపాల్ నాయక్ ఎంపిక
- నవంబర్ 15న న్యూఢిల్లీలో అవార్డు ప్రదానం

**జయభేరి, కోందూర్, అక్టోబర్ 26 :**

బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అందించే ఉత్తమ సర్పంచ్ నేషనల్ అవార్డు-2026కు అయోధ్యపూరి తండ గ్రామ సర్పంచ్ జరుపుల గోపాల్ నాయక్ ఎంపికయ్యారు. ఈ మేరకు జాతీయ అవార్డు ఎంపిక కమిటీ ఆయన ఎంపికను ప్రకటించింది. హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు, అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ నల్లా రాధాకృష్ణ గోపాల్ నాయక్‌కు అవార్డు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సాహిత్యాన్ని ప్రోత్సహించడంతో పాటు సామాజిక అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజా ఉద్యమకారులు, సంఘ సేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ ప్రతి సంవత్సరం జాతీయ అవార్డులతో సత్కరిస్తుందని తెలిపారు. ఈ ఏడాది నవంబర్ 15న దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించనున్న బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ మహాసభల సందర్భంగా గోపాల్ నాయక్‌కు ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ జాతీయ మహాసభలకు దేశంలోని 28 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణతో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు టేకి రాజశేఖర్, అవార్డు ఎంపిక కమిటీ సభ్యుడు కనుకుంట్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ సర్పంచ్ నేషనల్ అవార్డుకు ఎంపిక కావడంతో జరుపుల గోపాల్ నాయక్‌కు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

# భూ సమస్యపై ప్రజావాణిలో ఫిర్యాదు

- రెవెన్యూ రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకుంటామన్న తహసీల్దార్



**జయభేరి, దంతాలపల్లి, అక్టోబర్ 26 :**

మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామ శివారు వాల్యా తండాకు చెందిన బానోతు రాములు, తన కుటుంబ సభ్యులతో సమేతంగా తన భూమి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం దంతాలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుదారుడు తెలిపిన వివరాల ప్రకారం బీరిశెట్టిగూడెం గ్రామ శివారులోని సర్వే నంబర్ 173లో తనకు 1.20 గుంటల భూమి ఉందని పేర్కొన్నారు.అయితే, సంబంధిత భూమి సర్వే నంబర్ ఇతరుల పేర్లపై నమోదై ఉన్నట్లు తెలిపారు. సదరు భూమిని తానే సాగు చేసుకుంటూ, కాస్తులో ఉన్నానని వివరించారు. రెవెన్యూ రికార్డుల్లో సర్వే నంబర్ ఇతరుల పేర్లపై ఉండటంతో తన భూమికి సంబంధించిన సమస్య పరిష్కారంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు భూమికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని కోరారు. తన భూమికి సంబంధించిన సర్వే నంబర్‌ను సరిచేసి, న్యాయం చేయాలని ప్రజావాణి ద్వారా అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ ఫిర్యాదుపై స్పందించిన తహసీల్దార్ సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించి, భూమి వివరాలను క్షేత్రస్థాయిలో విచారించిన అనంతరం నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో తన భూ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఫిర్యాదుదారుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మృతుడి కుటుంబానికి బీమా సాయం

- షాబాద్‌లో స్వామి వివేకానంద పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక భరోసా



**జయభేరి, షాబాద్, అక్టోబర్26 :**

షాబాద్ మండల కేంద్రానికి చెందిన స్వామి వివేకానంద పొదుపు సంఘం సభ్యుడు లంబడి శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబానికి సంఘం తరపున రూ.1,02,000 బీమా సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద పొదుపు సంఘం అధ్యక్షుడు ధర్పల్లి రవీందర్, కార్యదర్శి గంధం గౌరీ, రాము, పాలక వర్గ సభ్యులు కలిసి మృతుడి కుటుంబ సభ్యులకు బీమా మొత్తాన్ని అందించారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు సంఘం ముందుకు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. సంఘ సభ్యుల సంక్షేమానికి, వారి కుటుంబాలకు అండగా నిలవడంలో పొదుపు సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

# బీటీ రోడ్డు పనులు ప్రారంభం

- గ్రామ సర్పంచ్ పామెన నర్సింహులు ఆధ్వర్యంలో పనులకు శ్రీకారం



**జయభేరి, షాబాద్, అక్టోబర్ 26 :**

పోతుగల్ గ్రామం నుంచి చిన్న తండాకు వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ పామెన నర్సింహులు, గ్రామ కార్యదర్శి అశోక్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామం నుంచి చిన్న తండాకు రాకపోకలు సాగించే ప్రజలకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజల ప్రయాణ కష్టాలు తగ్గడంతో పాటు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముడావత్ గోపాల్, కుమ్మరి చంద్రశేఖర్, కేశపల్లి కరుణాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు నేరెట్ల రాజు, కావలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కేతావత్ రవీందర్ నాయక్, కేతావత్ రాజు, యువ నాయకులు మునీర్, ముస్తఫా, నాగరకుంట మహేందర్, కేతావత్ సంజు ప్రసాద్, కేతావత్ శ్రీనివాస్, పల్గుంట రాజు, ముడావత్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు, యువకులు హాజరయ్యారు.




**జయభేరి, షాబాద్, అక్టోబర్ 26 :**

షాబాద్ మండల పరిధిలోని మన్మరి గ్రామంలో ఏర్పాటు చేసిన ఓ వెంచర్ వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గ్రామంలోని సర్వే నంబర్ 412లో సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో వెంచర్ నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తుండగా, అవసరమైన అనుమతులు లేకుండానే ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు, వెంచర్ వ్యవహారంపై గ్రామ పంచాయతీ అధికారులు ఇప్పటికే మూడుసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ యాజమాన్యం నుంచి స్పందన లేదన్న సమాచారం స్థానికంగా చర్చకు దారితీస్తోంది. నోటీసులు ఇచ్చినా పరిస్థితిలో మార్పు లేకపోవడం, వెంచర్ నిర్మాణం కొనసాగడం వంటి అంశాలపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**నోటీసులు మూడు.. స్పందన ఏదీ?**

వెంచర్ నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, ఇతర వివరాలపై వివరణ కోరుతూ గ్రామ పంచాయతీ అధికారులు వరుసగా మూడు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అయినప్పటికీ యాజమాన్యం నుంచి తగిన స్పందన రాలేదని తెలుస్తోంది. చివరిగా అక్టోబర్ 9న నోటీసు జారీ చేసినట్లు సమాచారం. ఇన్ని నోటీసులు ఇచ్చినా సంబంధిత వ్యవహారంలో పురోగతి లేకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. అధికారులు నోటీసులతోనే సరిపెట్టారా? లేక తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నారా? అన్నది తెలియాల్సి ఉంది.

**అనుమతులు లేకుండానే ప్లాట్ల అమ్మకాలు?**

సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో వెంచర్ ఏర్పాటు చేసిన క్రమంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన లేఅవుట్ అనుమతులు పొందారా? భూమి వినియోగ మార్పిడి అనుమతులు ఉన్నాయా? రహదారులు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో నిబంధనలు




పాటించారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే ప్లాట్ల విక్రయాలు చేపడుతున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారిక ధ్రువీకరణ రావాల్సి ఉంది. వెంచర్‌కు సంబంధించిన అనుమతి పత్రాలు, భూ రికార్డులు, విక్రయాల వివరాలను పరిశీలిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**కొనుగోలుదారుల్లో ఆందోళన**

వెంచర్‌లో ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసిన వారు, కొనుగోలు చేయాలనుకుంటున్న వారు ప్రస్తుతం ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. తమ ప్లాట్లకు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా? భవిష్యత్తులో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు లభిస్తాయా? నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు చేసి ఉంటే తమ పెట్టుబడుల పరిస్థితి ఏమిటి? అనే సందేహాలు వారిని వెంటాడుతున్నాయి. రిజిస్ట్రేషన్ జరిగినంత మాత్రాన వెంచర్‌కు అవసరమైన అన్ని అనుమతులు ఉన్నట్లు భావించరాదని, కొనుగోలుదారులు సంబంధిత పత్రాలను పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

**పంచాయతీ నోటీసులకే పరిమితమా?**

మూడు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో గ్రామ పంచాయతీ అధికారుల తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది. నోటీసులకు యాజమాన్యం సమాధానం ఇచ్చిందా? వెంచర్ స్థలాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారా? అనుమతులపై సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారా? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్**

మన్మరి గ్రామంలోని సర్వే నంబర్ 412లో ఏర్పాటు చేసిన వెంచర్‌పై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. వెంచర్‌కు సంబంధించిన అనుమతులు, భూమి హక్కులు, లేఅవుట్ ఆమోదం, ప్లాట్ల విక్రయాల వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసిన వారి ప్రయోజనాలను కాపాడేలా అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**అనుమతులపై స్పష్టత.. అధికారుల చర్యలపై ఎదురుచూపులు**

గ్రామ పంచాయతీ నోటీసుల నేపథ్యంలో ఈ వెంచర్ వ్యవహారంపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఇప్పుడు కీలకంగా మారింది. ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించడంతో పాటు, అనుమతులు లేకుండా ప్లాట్ల విక్రయాలు జరిగినట్లు నిర్ధారణ అయితే తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు పేదల హక్కు..

## రాజకీయ కార్యకర్తల సొత్తు కాదు!




- అర్హులైన పేదలకు న్యాయం చేయాలి
- పులిగిల్లలో సీపీఎం ధర్నా.. గ్రామ సమస్యల పరిష్కారానికి డిమాండ్

**జయభేరి, యాదాద్రి జిల్లా :**

నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాల్సిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రాజకీయ జోక్యం లేకుండా, అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేయాలని, ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పాటించాలని కోరుతూ సోమవారం పులిగిల్ల గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి సైదులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యుడు వాకిటి వెంకటరెడ్డి ,నెంబర్ వెంకటయ్యలు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వ పెద్దల దయా దాక్షిణ్యాలు కావని, అర్హులైన పేదల హక్కు అని స్పష్టం చేశారు. పేదరికం, నివాస స్థితి, నిజమైన అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా రాజకీయ సిఫార్సులకు ప్రాధాన్యత ఇస్తే అర్హులకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో నిజంగా ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్నాయని, కూలీలు, వ్యవసాయ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పులిగిల్ల గ్రామానికి 80 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**గ్రామ సమస్యలను పరిష్కరించాలి**

పులిగిల్లలోని పలు వార్డుల్లో నెలకొన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని నాయకులు కోరారు. వలిగొండ-కాటేపల్లి రహదారిపై బావుల సమీపంలోని ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, చింతల కింద అసంపూర్తిగా నిలిచిపోయిన వంతెన నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రహదారిపై ప్రమాదాల ముప్పును సంబంధిత అధికారులు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకత సాధించి, గ్రామ సమస్యలను పరిష్కరించే వరకు ప్రజలను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

కార్యక్రమానికి సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి మారబోయిన నరసింహ అధ్యక్షత వహించారు. శాఖ సహాయ కార్యదర్శి, ఏడో వార్డు సభ్యుడు వేముల నాగరాజు, తొమ్మిదో వార్డు సభ్యురాలు వేముల అనిత ఆనంద్, మొదటి వార్డు సభ్యురాలు వడ్డేమాని ధనలక్ష్మి మధు, దొడ్డి బిక్షపతి, వేముల చంద్రయ్య, బుగ్గ ఐలయ్య, చంద్రమౌళి, బొడ్డు రాములు, వనం యాదయ్య, వరికుప్పల యాదయ్య, వడ్డెమాన్ రవి, వడ్లకొండ శంకరయ్య, మారబోయిన ముత్యాలు, కొమ్మిడి సత్తిరెడ్డి, వరికుప్పల శంకరయ్య, బాబు, ఈర్ల రమేష్, దొడ్డి యాదగిరి, సముద్రిపాల్, భాను తదితరులు పాల్గొన్నారు.



# బాలికను దూషించడంపై ప్రశ్నించినందుకు బాలుడిపై కర్రతో దాడి!

- కుర్వగూడలో ఘటన.. బాలుడి తల, ఎడమ చెంపపై గాయాలు
- శంషాబాద్ లోని అర్కాన్ ఆసుపత్రిలో చికిత్స
- కేసు నమోదు..నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు

**జయభేరి, షాబాద్, అక్టోబర్ 26 :**

బాలికను అసభ్య పదజాలంతో దూషించడంపై ప్రశ్నించిన బాలుడిపై నిందితుడు చెక్క కర్రతో దాడి చేసిన ఘటన షాబాద్ మండలం కుర్వగూడ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో బాలుడికి గాయాలు కాగా, బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు షాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 24న కుర్వగూడ గ్రామానికి చెందిన ఓ బాలిక నిందితుడి ఇంటి ముందు నుంచి వెళ్తుండగా, నిందితుడు ఆమెను అసభ్య పదజాలంతో దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని బాలిక సోదరుడు ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో నిందితుడు సమీపంలో ఉన్న చెక్క కర్రతో బాలుడి తలపై, ఎడమ చెంపపై దాడి చేయడంతో గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు గాయపడిన బాలుడిని వెంటనే శంషాబాద్‌లోని అర్కాన్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు షాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారని పోలీసులు తెలిపారు.

# ఇంట్లోకి చొరబడి దాడి.. ముగ్గురు నిందితులకు రిమాండ్!

- మొబైల్ ఫోన్ వివాదమే దాడికి కారణం
- వ్యాపారి శ్రీనివాస్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులకు గాయాలు
- నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచిన షాబాద్ పోలీసులు



**జయభేరి, షాబాద్, అక్టోబర్ 26 :**

మొబైల్ ఫోన్ విషయంలో తలెత్తిన వివాదం దాడికి దారితీసిన ఘటనలో ముగ్గురు నిందితులను షాబాద్ పోలీసులు అరెస్టు చేసి న్యాయస్థానానికి తరలించారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా, జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 22న రాత్రి సుమారు 9 గంటల సమయంలో షాబాద్ మండలం నాగర్‌గూడలోని రేగడి దోస్వాడకు చెందిన వ్యాపారి ఆర్డా శ్రీనివాస్ రెడ్డి (38) ఇంట్లోకి ఆయన డ్రైవర్ ఖలీల్, బావమరిదులు ఆదిల్ (23), అద్నాన్ (22) అక్రమంగా ప్రవేశించి కర్రలతో దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ దాడిలో శ్రీనివాస్ రెడ్డితో పాటు దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఆయన కుటుంబ సభ్యులు, సోదరుడు శేఖర్ రెడ్డి గాయపడినట్లు తెలిపారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు షాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఖలీల్, ఆదిల్, అద్నాన్‌లను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయస్థానం ముగ్గురు నిందితులకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

# స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చౌటపల్లి గ్రామంలో గ్రామసభ, ఫుట్ పెట్రోలింగ్

- ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి..
- గ్రామస్థులకు పోలీసుల సూచన

**జయభేరి, కొండాపురం :**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పే లక్ష్యంతో జిల్లా ఎస్పీశ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు కొండాపురం సర్కిల్ సి.ఐ. రాజా, ఎస్.ఐ సూర్యనారాయణ రెడ్డి తో కలిసి చౌటపల్లి గ్రామాన్ని సందర్శించి, గ్రామస్థులతో గ్రామసభ నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు ఎన్నికల నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలని సూచించారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు శాఖకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రతపై భరోసా కల్పించారు.



## ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

జయభేరి, మర్కుక్:

వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఇంట్లో, గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని మర్కుక్ సర్పంచ్ బుల్లె రాణి మల్లేష్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న కామన్ సోక్‌పిట్స్ (సామూహిక ఇంకుడు గుంతలను) ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో కామన్ సోక్‌పిట్‌స్‌తో పాటు ప్రతి ఇంటి వద్ద హౌస్ సోక్‌పిట్స్ ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇళ్ల నుంచి వృథాగా బయటకు వెళ్లే నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు భూగర్భ జలాలను పెంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో నీటి సంరక్షణకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ఈరోజు అంజిరెడ్డి కి తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయిని మహేష్, కనకయ్య అంజిరెడ్డి గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని వివరిస్తూ.. ఓట్లను అభ్యర్థిస్తూ



జయభేరి, రొళ్ల :

మండలంలోని హొట్టే బెట్ట పంచాయతీలో ఎంపిటిసి అభ్యర్థి చైత్ర , జడ్పిటిసి అభ్యర్థి శ్రవణికు మద్దతుగా స్థానిక టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా చేశారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని హొట్టే బెట్ట,కల్లూరొప్పం,కొత్తపాల్యం, కె.పి. తాండ, ఎస్సీ కాలనీ, కొడగ్లార గుట్ట గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ,కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న ప్రయోజనాలను వివరించారు.త్వరలో జరగనున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో మండల కన్వీనర్ ఈరన్న,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,ఏపీ ఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, స్థానిక యువ నాయకులు భరత్,మంజునాథ్, రవి, ఈ సేవ వెంకటేష్ తదితర తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

## జెడ్పిటిసి ఎంపీటీసీలతో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ సమీక్ష




జయభేరి, మడకశిర :

మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మడకశిర మండల జెడ్పీటీసీ,ఎంపీటీసీ అభ్యర్థులతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండు మలతిప్పేస్వామి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు సూచనలు చేశారు.ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కూటమి తరపున పోటీ చేస్తున్న ప్రతి ఒక్క అభ్యర్థినీ అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, కూటమి అభ్యర్థుల విజయానికి శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, మడకశిర మండల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, కార్యదర్శులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు, కూటమి కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి సమష్టిగా కృషి చేయాలి

- **కరకగూడెంలో మండల స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశం**

జయభేరి, కరకగూడెం, అక్టోబర్ 26 :




వరంగల్-నల్గొండ-ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పిలుపునిచ్చారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల స్థాయి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేలా పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఓటరు నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పించి, గడువులోగా దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని కోరారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించేలా పట్టభద్రులను చైతన్యపరచాలని పార్టీ నాయకులకు సూచించారు. అదేవిధంగా ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడి, కరువు వంటి సమస్యలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటి పొదుపు, అందుబాటులో ఉన్న నీటి వనరుల సమర్థ వినియోగంపై ప్రజలకు చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు కృషి చేయాలని సూచించారు. తాగునీరు, మౌలిక సదుపాయాలు తదితర ప్రజా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేసి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎర్ర సురేష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు చౌలం కేశవరావు, ఉపాధ్యక్షుడు కల్తి విజయ్, పద్మాపురం సర్పంచ్ తోలెం రమేష్, ఉపసర్పంచ్ పూజారి వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జాడి శ్రీను, మాజీ ఉపసర్పంచులు కొమరం వెంకటేశ్వర్లు, బాడిష లక్ష్మీనారాయణ, మండల నాయకులు గొగ్గలి రవి, తోలెం కృష్ణ, సీనియర్ నాయకులు అత్తే సారయ్య, నక్క చంటి, బెజవాడ రాములు, వెంకట్, రాంబాబు తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ఎల్ నీనో ప్రభావాలను ఎదుర్కొనేందుకు రైతులు సిద్ధంగా ఉండాలి

జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 01 :



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ఎల్ నీనో పై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొత్త రాములు, ఎంపీ ఓ వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావాల వల్ల ప్రజల దైనందిన జీవనంపై వ్యవసాయ రంగంపై పంటల సాగు విధానాలపై కలిగే ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. వాతావరణ పరిస్థితుల్లో వచ్చే మార్పులు వర్షపాతం తగ్గే అవకాశాలు పంటలకు కలిగే నష్టాలను తగ్గించేందుకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు తక్కువ నీటిని వినియోగించే పంటల సాగుకు ప్రాధాన్యత నివ్వాలని అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని అన్నారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటల గురించి వివరించారు గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు గ్రామ అభివృద్ధికి దోహదపడే విబీ జీరామ్ జి పథకం గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో నీటి నిలువ సామర్థ్యాన్ని పెంపొందించుటకు నీటి ఇంకుడు గుంతలు నిర్మించడం వంటి పనులను చేపట్టడం వల్ల వర్షపు నీటిని సమర్ధవంతంగా ఒడిసిపట్టవచ్చని భూగర్భ జలాల పెంపుకు తోడ్పడడంతో పాటు గ్రామస్తులకు ఉపాధి అవకాశం లభిస్తాయని అన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. రైతులు ముందస్తు ప్రణాళికలతో పంటల సాగు చేపట్టడం నీటి వనరులను సంరక్షించడం గ్రామీణ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వ్యవసాయ నష్టాలను తగ్గించుకొని గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేయడమే ఈ గ్రామ సభల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బిక్కు, గ్రామీణ నీటి సరఫరా అసిస్టెంట్ ఇంజనీర్ అనంతరెడ్డి, ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత, హార్టికల్చర్, అగ్రికల్చర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, వార్డు సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణులను ఆదుకున్నది టిడిపినే

- **నాడు ఎన్టీఆర్, నేడు నారా చంద్రబాబు**
- **ఏపీ రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం**

జయభేరి, తిరుపతి :



స్థానిక సంస్థల ఎన్నికలలో నాయి బ్రాహ్మణులు అందరూ ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మన్యం శ్రీనివాస ప్రసాద్ (జేబీ శ్రీనివాస్) ని, కూటమి 66మంది కార్పొరేటర్స్ అభ్యర్థులను నాయి బ్రాహ్మణులు అందరూ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అభివృద్ధి చెందినదే తెలుగుదేశం పార్టీ ద్వారా అని, 1989వ సంవత్సరంలో నాయి బ్రాహ్మణులకు నందమూరి తారక రామారావు ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఆదుకున్నారని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నారా చంద్రబాబు నాయుడు నేడు ఫెడరేషన్ ను కార్పొరేషన్లుగా మార్చిన ఘనత బాబుకి తగ్గుతుందన్నారు. చేతి వృత్తుల వారికి కుల వృత్తుల వారికి ఆదరణ 1, ఆదరణ2, ద్వారా పనిముట్లు అందించారన్నారు. గత వైసిపి పాలనలో ఆదరణ పథకాన్ని పూర్తిగా పక్కన పెట్టి, సుమారు 33 బీసీ కులాలకు చెందిన పథకాలను రద్దు చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణులకు 150 యూనిట్స్ మేర ఉచిత విద్యుత్ ను అందించిన ఘనతకూడా ఆయనకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో సెలూన్ షాపులకు 2025 వ సంవత్సరంలో 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్తును అందిస్తున్నారని తెలిపారు. దేవదాయ శాఖలలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ కులస్తులకు 20వేల నుండి 25వేలు పెంచిన ఘనత బాబుదే అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి సంక్షేమం చూసి రాష్ట్ర ప్రజలందరూ ఎన్డీఏ కూటమి వైపు ఉన్నారని, అభివృద్ధి సంక్షేమం చూసి ప్రజలు పట్టం కట్టాలని, ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ మాజీ కార్పొరేటర్ నారాయణ, రమణయ్య, రామచంద్రయ్య, ఏకాంబరం,జీవకోన మోహన్,అరుణాచలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన నీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలి

- **ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో తాగునీటి సమస్యల పరిష్కారానికి జలమండలి అధికారులతో సమీక్ష**

జయభేరి, ఉప్పల్ :



ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో తాగునీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలు, పెండింగ్ పనులు తదితర అంశాలపై జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, నీటి సరఫరాలో అంతరాయాలు, పైప్‌లైన్ లీకేజీలు, డ్రైనేజీ సమస్యలు, కొత్త పైప్‌లైన్ల ఏర్పాటు తదితర అంశాలను సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటిని సక్రమంగా సరఫరా చేయాలని, సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

అలాగే పెండింగ్‌లో ఉన్న జలమండలి పనుల పురోగతిని సమీక్షిస్తూ, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించాలని, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టిసారించాలని, పనుల్లో జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.



## పైపులైన్ పగిలి మురుగు కాలువలో కలుస్తున్న మంచినీరు!

- **అధికారుల పర్యవేక్షణ లోపంపై స్థానికుల ఆగ్రహం**

జయభేరి, మేడ్చల్:

ఓవైపు హైదరాబాద్‌లో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు గుండ్లపోచంపల్లి డివిజన్‌లో ప్రజలకు సరఫరా కావాల్సిన మంచినీరు వృథాగా మురుగు కాలువలో కలుస్తోంది. డ్రైనేజీ కాలువ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా తాగునీటి పైపులైన్ పగిలిపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్ గుండ్లపోచంపల్లి డివిజన్‌లో డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కాలువలో పూడిక తొలగించే సమయంలో తాగునీటిని సరఫరా చేసే పైపులైన్ దెబ్బతిన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో పైపులైన్ నుంచి నీరు లీకవుతూ మురుగు కాలువలో కలుస్తోంది. ప్రజలకు అందాల్సిన విలువైన తాగునీరు ఇలా వృథా అవుతుండటంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు సరిగా కురవక నీటి వనరులపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పైపులైన్ పగిలి నీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణ పనుల సమయంలో అధికారుల పర్యవేక్షణ కొరవడటంతోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పగిలిన పైపులైన్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించాలని, ప్రజలకు సరఫరా కావాల్సిన మంచినీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థులకు సర్పంచ్ చేయూత

- **ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్, షూస్ పంపిణీ**
- **బైలంపూర్ సర్పంచ్ మచ్చల కృష్ణ**



జయభేరి, ములుగు :

సిద్దిపేట జిల్లా ములుగు మండలం బైలంపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మచ్చల కృష్ణ స్కూల్ యూనిఫామ్స్, షూస్ పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సర్పంచ్ ఆకాంక్షించారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత దేవి. ఉపాధ్యాయులు.ఉపసర్పంచ్ కనకయ్య. సెవెంత్ వార్డ్ మెంబర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకే ఉచిత కుట్టు శిక్షణ

- **మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు**
- **జల్ జీవన్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 40 మంది మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం**



జయభేరి, గజ్వేల్, 26 అక్టోబర్ 2026 :

మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి వృత్తి నైపుణ్య శిక్షణలు ఎంతో దోహదపడతాయని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు పేర్కొన్నారు. జల్ జీవన్ మరియు ఉమెన్ ఎంపవర్‌మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గత 45 రోజుల నుండి మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 4వ వార్డులో విజయవంతంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ అనురాధ (వెంకటలక్ష్మి) మహిళలకు ఈ కుట్టు మిషన్ శిక్షణను అందించారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం నాడు 40 మంది మహిళలకు ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగరావు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిళలు ఇంటి వద్దనే ఉంటూ గౌరవప్రదమైన జీవనోపాధిని పొందడానికి కుట్టు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సొసైటీ వారు సేవా దృక్పథంతో ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లు రొట్టెల శ్రీనివాస్, మన్నే రూప వెంకటేష్, జల్ జీవన్ మరియు ఉమెన్ ఎంపవర్‌మెంట్ సొసైటీ ప్రతినిధులు, శిక్షణ పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సబ్ కలెక్టర్‌కు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం శుభాకాంక్షలు

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ నూతన సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కరోలిన్ చింగ్ థియాన్ మావిని మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), దేవరకొండ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి ఆధ్వర్యంలో అధ్యాపక బృందం సబ్ కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం కళాశాలలో త్వరలో నిర్వహించనున్న 12వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావిని ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, ఎన్‌సీసీ అధికారి ఆర్. నాగేంద్ర, మధు తదితర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ప్రభుత్వం అందించాలి

- ఎంపీడీవో కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ లో వినతి
- TSJU రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతం సురేందర్

**జయభేరి, దంతాలపల్లి, అక్టోబర్ 26 :**

మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులకు డబల్ బెడ్రూంలో ఇండ్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో,తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతం సురేందర్ ఆధ్వర్యంలో తహశీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో శుక్రు కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టులకు ఇచ్చిన మాట ప్రకారం ఇండ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న నిరుపేద జర్నలిస్టులుగా జీవితాన్ని కొనసాగిస్తున్నారని కావున జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత కొన్ని రోజులుగా అక్రిడేషన్లు ఇచ్చి, హెల్త్ కార్డులు మంజూరు చేయకుండా కాలం కాలయాపన చేయడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి జర్నలిస్టుకు తప్పనిసరిగా ఇండ్ల స్థలం ఇల్లు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు జిల్లా నాయకులు పంతం విజయేందర్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి మిడతపల్లి సురేందర్, తొర్రూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి జల్ల శ్రీనివాస్, డివిజన్ కోశాధికారి కాయితోజు శ్రీనివాస చారి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నీటి వృథాను అరికట్టడంలో నిర్లక్ష్యం తగదు

- జనసేన నాయకుల వినతి పత్రం



**జయభేరి, జవహార్ నగర్ :**

మంచినీటి సరఫరా విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జవహార్ నగర్ జనసేన సీనియర్ నాయకులు ఎంగల సతీష్ నేత హెచ్చరించారు ముత్తుస్వామి కాలనీలో మంచినీటి సరఫరా మెయిన్ వాల్ లీకేజీ కారణంగా నీరు వృధా అవ్వడంతో పాటు రోడ్లపైకి వచ్చిన నీటి సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం దురదృష్టకరమని పలుమార్లు తాత్కాలికంగా లీకేజీ ప్రాబ్లం తెలియని సిబ్బందితో రిపేరు చేయిస్తూ చేతులు దులుపుకుంటున్నారు తప్ప శాశ్వత పరిష్కారం జరగడం లేదని ఈ నీటి సమస్యను తక్షణమే పరిష్కరించి మంచినీరు వృధా కాకుండా నీరు రోడ్లపై వరద రూపంలో పారుతున్న సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా మంచినీటి అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఈ మెయిన్ వాల్ లీకేజ్ ప్రాబ్లం సమస్యను పరిష్కరించాలని మంచినీటి సరఫరా అధికారికి జనసేన పార్టీ అధికారులు సోమవారం వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో,మధుసూదన్, అనిల్,బానుప్రసాద్,సింహాచలం,చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# తనను గెలిపించండి మరింత అభివృద్ధి చేస్తా

- గుండుమల శారద



**జయభేరి, మడకశిర :**

తనను గెలిపిస్తే మడకశిర పట్టణ అభివృద్ధి మరింత చేస్తానని కూటమి అభ్యర్థి గుండుమల శారద పేర్కొన్నారు. సోమవారం మడకశిర పట్టణంలోని బాలాజీ నగర్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.కార్యక్రలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పాల్గొన్నారు, ప్రచారంలో కూటమి చైర్మన్ అభ్యర్థి గుండుమల శారదకు మద్దతుగ ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లేసి గెలిపిస్తే పట్టణాభివృద్ధి మరింత జరుగుతుందన్నారు.ప్రచారంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ హుషారెత్తించారు. జనసేన చైర్పర్సన్ అభ్యర్థి శారదతో పాటు స్థానిక పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేశారు. పార్టీ గుర్తులు చూపుతూ కరపత్రాలు పంచుతూ ఓట్లు అభ్యర్థించారు.వీధుల్లో మహిళలు హారతులిచ్చి పూలతో ఆమెకు స్వాగతం పలికారు.

# ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ



**జయభేరి, మడకశిర :**

మడకశిర మండలం చందక్ చర్ల గ్రామంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు.కూటమి జడ్పీటీసీ అభ్యర్థి గుండుమల చంద్రప్ప విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ.. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఇరువురు కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ నాగరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల బలోపేతానికి ప్రాధాన్యత

- లక్ష్మీపురంలో వెన్నెల జ్యోతి మహిళా సంఘ భవనం ప్రారంభించారు
- బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో వెన్నెల జ్యోతి గ్రామ మహిళా సంఘ భవనాన్ని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు



**జయభేరి, బూర్గంపాడు :**

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల కార్యకలాపాలకు అవసరమైన వసతులు కల్పించడంతో పాటు, మహిళలు సమావేశమై తమ సమస్యలు, అభివృద్ధి అంశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై చర్చించుకునేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందని పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు గ్రామీణ ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మహిళలు పొదుపు అలవాట్లను పెంపొందించుకోవడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. సంఘాల ద్వారా పరస్పర సహకారంతో ముందుకు సాగితే మహిళలు, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరుచుకోవచ్చని పేర్కొన్నారు. మహిళా సంఘాల సమావేశాలు, సామూహిక కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక భవనం అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా అవసరమైన ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్న ఎమ్మెల్యే, లక్ష్మీపురంలో నిర్మించిన మహిళా సంఘ భవనాన్ని సభ్యులు సద్వినియోగం చేసుకుని సంఘాలను మరింత బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో MRO, ఎంపీడీవో, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమానికి రేగా కాంతారావు శ్రీకారం
- మణుగూరులోని ఎస్బీఐ బ్యాంక్‌తో పాటు పట్టణంలోని పలుచోట్ల ఓటు నమోదు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే



**జయభేరి, మణుగూరు, అక్టోబర్ 26 :**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో పినపాక మాజీ BRS ఎమ్మెల్యే రేగా కాంతారావు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈరోజు మణుగూరులోని ఎస్బీఐ బ్యాంక్‌ను సందర్శించి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియలో భాగంగా ఉద్యోగులకు ఫామ్ 18లను సమర్పించారు. అదేవిధంగా మణుగూరు పట్టణంలోని పలుచోట్ల నిర్వహించిన ఓటు నమోదు కార్యక్రమాల్లో పాల్గొని, పట్టభద్రుల ఓటు నమోదు ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎవరూ తమ విలువైన ఓటు హక్కును కోల్పోకుండా ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో సమర్థంగా ప్రస్తావించేందుకు వారి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పట్టభద్రులను, ఉద్యోగులను కలిసి ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేస్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటు నమోదు ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దిండిగల రాజేందర్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు పోశం నరసింహారావు, మాజీ మండల అధ్యక్షులు ముత్యం బాబు, మాజీ పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, మడి వీరన్న బాబు, ఆవుల నరసన్న, యువజన నాయకులు బోశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- డాక్టర్ ఏఎస్ రావు నగర్ రౌండ్ బిల్డింగ్ వద్ద గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు హెల్ప్ డెస్క్ ప్రారంభం




**జయభేరి, కాప్రా :**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ రౌండ్ బిల్డింగ్ వద్ద ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు హెల్ప్ డెస్క్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరూ గ్రాడ్యుయేట్ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమైన అంశమని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పొందేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యావంతులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదు ప్రక్రియపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. హెల్ప్ డెస్క్‌ల ద్వారా నమోదు ప్రక్రియకు సంబంధించిన వివరాలను అందిస్తూ, అర్హులైన పట్టభద్రులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులందరూ తమ ఓటరు నమోదు ప్రక్రియపై దృష్టి సారించి, ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ భాగస్వామ్యాన్ని నిర్ధారించుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మార్వాడీ సిర్వి సమాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల వినతి

- సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన మార్వాడీ సిర్వి సమాజ్ ప్రతినిధులు



**జయభేరి, కాప్రా :**

హైదరాబాద్‌లోని చెర్లపల్లి, ఈసీ నగర్‌కు చెందిన మార్వాడీ సిర్వి సమాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సైనిక్‌పురిలోని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చెర్లపల్లి ప్రాంతంలో తమ సమాజానికి ప్రత్యేక శ్మశానవాటిక ఏర్పాటు చేసుకునేందుకు అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. తమ సమాజానికి ప్రత్యేక శ్మశానవాటిక లేకపోవడంతో మృతుల అంత్యక్రియల సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులను ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమాజ సభ్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెర్లపల్లి పరిధిలో అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి కేటాయించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శ్మశానవాటిక ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ నిబంధనలు, పర్యావరణ మార్గదర్శకాలు, ఇతర చట్టపరమైన విధివిధానాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. శ్మశానవాటిక ఏర్పాటైన అనంతరం దాని నిర్వహణ, పరిశుభ్రత, పరిరక్షణ బాధ్యతలను కూడా సమాజం తరఫున చూసుకుంటామని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారుల ద్వారా తగిన చర్యలు తీసుకునేలా సహకరించాలని మార్వాడీ సిర్వి సమాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో మార్వాడీ సిర్వి సమాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు BRS పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్డిటి ఆధ్వర్యంలో కిరణా షాప్ ప్రారంభం

**జయభేరి, మడకశిర :**

ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో శ్రీ మారుతి కిరాణా షాపును ప్రారంభించారు. మడకశిర మండలం వైబిహల్లి గ్రామం నందు ఆర్డిటి అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో రామాంజనేయులు, మల్లికార్జున రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేద మహిళల అభివృద్ధి కొరకు 50 వేల రూపాయలు ఉచితంగా కిరాణా షాపు వేసుకోవడానికి ఉమాదేవికి ఆదించినట్లు ఆర్డిటి ప్రతినిధులు పేర్కొన్నారు. ఆర్ డి టి సంస్థ అనేక రకాల అభివృద్ధి పనులు,పేదల జీవనాభివృద్ధికి వారి పిల్లల చదువుల అభివృద్ధికి ,మహిళలు స్వయంగా ఎదగడానికి వారు ఆర్థికంగా బలపడడానికి అనేక రకమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆర్డిటి సమస్త ప్రతినిధి మల్లికార్జున్ పేర్కొన్నారు. గ్రామంలో పేదలకు ఆర్ డిటి సంస్థ ఎంతగానో సహాయం అందించింది మహిళా సంఘాల అభివృద్ధికి మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వారికి ఆర్థికంగా చేయూతనిస్తూ ముందుకు నడిపిస్తుంది సంస్థ అదేవిధంగా గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వడం జరిగింది.మా పిల్లలకు విద్య వైద్యం అన్ని రకాలుగా సహాయం అందిస్తూ మాయొక్క కుటుంబాల కోసం ఎంతగానో ఆర్డిటి సంస్థ మాకు చేయూత అందించిందని హర్షం వ్యక్తం చేశారు.

# జెడ్పీటీసీ,ఎంపీటీసీల గెలుపే లక్ష్యం

- ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**జయభేరి, మడకశిర :**

మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రోళ్ల మండల జెడ్పీటీసీ,ఎంపీటీసీ అభ్యర్థులతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి తరపున పోటీ చేసే ప్రతి ఒక్క జెడ్పీటీసీ,ఎంపీటీసీ అభ్యర్థి విజయం సాధించేలా పార్టీ శ్రేణులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, రోళ్ల మండల కన్వీనర్ ఈరన్న, సింగిల్ విండో అధ్యక్షులు దాసి రెడ్డి, మడకశిర జనసేన పార్టీ సమన్వయకర్త రంగస్వామి, అభ్యర్థులు జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు, కూటమి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి నుంచి వైసీపీ రోడ్డు చేరికలు



**జయభేరి, రొళ్ల :**

రొళ్ల మండలంలో టిడిపి పార్టీకి షాక్ తగిలింది.ఆపార్టీకి చెందిన 15 మంది ఆ పార్టీకి రాజీనామా చేశారు.మాజీ మంత్రి నరసే గౌడ్,ఎంపీటీసీ అభ్యర్థి నాగేష్ గౌడ్ సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు.అందరికీ వైసిపి పార్టీ జెండాలు కప్పి సాదరంగా పార్టీలోకి మాజీ మంత్రి ఆహ్వానించారు. మాజీ సీఎం జగన్తోనే అభివృద్ధి సాధ్యమని వైసీపీలో చేరిన నబీ సాబ్,బుడెన్ సాబ్, దాదా పీర్, బాబు, మబ్బులి, తదితర ముస్లిం నాయకులు పేర్కొన్నారు.మండలంలో టిడిపి పార్టీ నేతలు మాటలతోనే గడిపేశారన్నారు.

# అభివృద్ధి చెందాలంటే వైసీపీని గెలిపించండి



**జయభేరి, మడకశిర :**

మడకశిర పట్టణంలోనీ పలు వార్డులలో సోమవారం వైసిపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పట్టణంలోని 12వ వార్డు వైసిపి కౌన్సిలర్ అభ్యర్థి అరుణమ్మ,13వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి జి వెంకటేషులు, 16వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి మలిగల నళిని ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలను ఓట్లను అభ్యర్థించారు.వార్డులో అభివృద్ధి చెందాలంటే వైసిపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



# రష్యన్ భామల బ్యూటీ సీక్రెట్స్!

**రష్యా పడతులు.. అత్యంత ఆకర్షణీయంగా కనిపిస్తారు. లేత గులాబీ వర్ణంలో.. అందానికి సరికొత్త నిర్వచనంగా మెరిసిపోతుంటారు. తాజాగా, వీరి బ్యూటీ సీక్రెట్స్‌ను వెల్లడించారు బ్యుటీషియన్లు. రష్యా మహిళల మేనిఛాయ రహస్యాన్ని బయటపెట్టారు.**

చర్మాన్ని శుభ్రపరచడానికి రష్యా మహిళలు 'బన్యా స్టీమ్‌బాత్'ను ఎక్కువగా ఆశ్రయిస్తారు. ఈ స్టీమ్‌బాత్ వల్ల చర్మ రంధ్రాలు లోతుగా శుభ్రమవుతాయి. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఈ పురాతన చర్మ సంరక్షణ పద్ధతితో.. మానసికశారీరక విశ్రాంతితో పాటు చర్మానికి మెరుపు, ఆరోగ్యానికి భరోసా దక్కుతుంది. ప్లాస్టిక్, రసాయన ఉత్పత్తులకు పూర్తిదూరంగా ఉంటారు. చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేసేందుకు బిర్చ్/ఓక్ కొమ్మలతో తయారైన స్క్రబ్‌లను ఉపయోగిస్తారు. వీటితో చర్మాన్ని సున్నితంగా మసాజ్ చేయడం వల్ల.. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.
ఎప్పుడూ చల్లగా, పొడిగా ఉండే రష్యాలో.. చర్మం పొడిబారుతూ ఉంటుంది. అందుకే, చర్మాన్ని ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడానికి కొన్ని రకాల సముద్రపు ఉత్పత్తులు, పొద్దు తిరుగుడు, ఆముదం నూనెను వాడుతారు. వీటిలో చర్మ ఆరోగ్యాన్ని రక్షించే పోషకాలు, వృద్ధాప్య నిరోధక లక్షణాలు ఎక్కువ. అవి చర్మం, జుట్టుకు మంచి హైడ్రేషన్ అందిస్తాయి.
కోల్డ్ వాటర్ థెరపీ, ఐస్ ఫేషియల్స్‌తో చర్మాన్ని ఎప్పటికప్పుడు రిఫ్రెష్‌గా ఉంచుకుంటారు. ఈ థెరపీలతో ముఖచర్మం బిగుతుగా మారుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడటంతోపాటు ముడతలూ తగ్గుముఖం పడుతాయి.
ఇక కళ్ల కింద వాపును నివారించడంలో కోల్డ్ వాటర్ థెరపీ అద్భుతంగా పనిచేస్తుంది.
రష్యన్ల సాంప్రదాయ మాస్క్‌లలో ఎక్కువగా ఉపయోగించే పదార్థాలు.. సోర్ క్రీం, తేనె. వంటింట్లో నిత్యం అందుబాటులో ఉండే ఈ పదార్థాలు.. చర్మాన్ని తేమగా, కాంతివంతంగా ఉంచుతాయి.
ఇక క్లెన్సర్లుగా పాల ఉత్పత్తులకు ఓటేస్తారు రష్యన్ అమ్మాయిలు. ఇందులో ఉండే లాక్టిక్ యాసిడ్.. చర్మాన్ని మృదువుగా, హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సాయపడుతుంది. చర్మం పీహెచ్ సమతుల్యతను కాపాడటంతోపాటు చర్మ సహజవర్ణాన్ని మెరుగుపరచడంలోనూ ముందుంటుంది.
..ఇలా రసాయన ఉత్పత్తులపై ఎక్కువగా ఆధారపడకుండానే రష్యన్ అమ్మాయిలు అందాన్ని కాపాడుకుంటున్నారు. సంప్రదాయ పద్ధతులను పాటిస్తూ.. 'బ్యూటీ'కి కేరాఫ్‌గా నిలుస్తున్నారు.



# చిన్న పిల్లలకూ నిద్ర ఉండట్లేదు..
# మంచిగా పడుకోవాలంటే...

**ఒత్తిడి.. పెద్దల్నే కాదు, పిల్లల్నీ చిత్తు చేస్తున్నది. విద్యాపరమైన టార్గెట్లలో బాల్యం బందీ అవుతున్నది. ఇక డిజిటల్ గ్యాడ్జెట్ల వాడకం.. పిల్లల నిద్రా నాణ్యతను దెబ్బతీస్తున్నది. వాటిల్లోంచి వచ్చే బ్లూలైట్ వల్ల.. నిద్రను నియంత్రించే మెలటోనిన్ సహజ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతున్నది. మొత్తంగా.. నేటితరం చిన్నారులకు కంటినిండా నిద్ర కరువైపోతున్నది. జీవనశైలిలో మార్పుల వల్ల ఈ సమస్య నుంచి బయట పడే అవకాశం ఉన్నది.**

కొంతమంది పిల్లలు.. ఇలా పడుకోగానే అలా నిద్రలోకి జారుకుంటారు. కొందరికి అస్సలు నిద్రపట్టదు. అలాంటి వారిని నిద్రపుచ్చడానికి తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. జీవనశైలిలో వచ్చిన మార్పులే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. అయితే, చిన్నారుల ఎదుగుదలలో ఆహారం తర్వాత నిద్రే కీలకమైంది. మెదడు వికాసానికీ నిద్ర దోహదం చేస్తుంది. కాబట్టి, పిల్లలకు కంటినిండా నిద్ర ఎంతో అవసరం.
ఇందుకోసం పిల్లలకు ప్రత్యేక దినచర్యను అలవాటు చేయాలని చెబుతున్నారు నిపుణులు. కథల పుస్తకాలు చదవడం, చిన్నచిన్న వ్యాయామాలు, మృదువైన సంగీతం వినడం వంటివి పిల్లల మనసును ప్రశాంతపరుస్తాయి. ఇక స్క్రీన్ టైమ్‌ను తగ్గించడం, పడుకునే ముందు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను పక్కన పెట్టేయడం.. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయి. వారాంతాల్లోనూ ఒకే సమయానికి నిద్రలేచే అలవాటు.. నిద్ర చక్రాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది.
ఇక పిల్లల్లో నిద్రను ప్రోత్సహించడానికి.. బెడ్‌రూమ్ చీకటిగా, నిశ్శబ్దంగా, చల్లగా ఉండేలా చూసుకోవాలి. మంచం సౌకర్యవంతంగా ఉండాలి. మనసుకు ప్రశాంతత చేకూర్చే పుస్తకాలు కూడా మంచి నిద్రకు ఆహ్వానం పలుకుతాయి. రాత్రి పడుకునే ముందు శరీరాన్ని సున్నితంగా స్ట్రెచ్ చేయడం, యోగా లాంటివీ.. నిద్రకు సహకరిస్తాయి. అయితే, ఇలాంటి దినచర్యలను పాటించడం కేవలం స్వల్పకాలిక పరిష్కారం కోసమే కాదు.
ఇది పిల్లల్లో భావోద్వేగ పరంగా, మానసికంగా సానుకూల మార్పు తీసుకొస్తుంది. స్థిరమైన, ప్రశాంతమైన దినచర్య.. పిల్లలకు స్వీయ నియంత్రణపై నైపుణ్యాన్ని నేర్పుతుంది.
దీర్ఘకాలంలో పిల్లలు ఒత్తిడిని నిర్వహించడానికి సన్నద్ధమవుతారు. మెరుగైన భావోద్వేగాలను కలిగి ఉంటారు. మంచినిద్ర వేసే ఈ పునాది.. పిల్లల తరువాతి జీవితంలో మానసిక ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని పలు సర్వేలూ చెబుతున్నాయి.

### ఎవరెవరికి ఎంతెంత?

ఏడాదిలోపు పసిపిల్లలకు.. రోజుకు 12 నుంచి 16 గంటల నిద్ర అవసరం ఉంటుంది.
ఏడాది నుంచి రెండేళ్ల చిన్నారులు 11 నుంచి 14 గంటలు నిద్రపోవాలి.
మూడు నుంచి ఐదేళ్లలోపు వారికి .. రోజుకు 10 నుంచి 13 గంటలు నిద్రపోతే ఆరోగ్యం. పాఠశాలకు వెళ్లే ఆరు నుంచి పన్నెండేళ్ల పిల్లలు రోజుకు 9 నుంచి 12 గంటలు నిద్రపోవాలి.
యుక్త వయసులోకి వచ్చిన వారు ప్రతిరోజూ 8 నుంచి 10 గంటల వరకు నిద్రించాలి.

### మంచి నిద్ర రావాలంటే..

పిల్లలు మంచి నిద్రపోయేలా వారి వయసుకు తగ్గట్టుగా కొన్ని అలవాట్లు చేయాలి. పడుకునే మందు పిల్లలు రిలాక్స్ కావాలి. 'బెడ్ రొటీన్స్'ను అలవాటు చేయాలి. చిన్నారుల రాత్రి భోజనాన్ని త్వరగా ముగించాలి.
అలాగే, రాత్రిపూట డిన్నర్ లైట్‌గా ఉండేలా చూసుకోవాలి. రాత్రిపూట నిద్రపోవడానికి మారాం చేసే పిల్లలకు పెరుగన్నం, అరటిపండును తినిపిస్తే.. త్వరగా పడుకునే అవకాశం ఉంటుంది.
పడుకునే ముందు పిల్లలకు గోరువెచ్చని నీటితో స్నానం చేయిస్తే.. త్వరగా నిద్రపోతారు.
ఇంట్లో అందరూ ఒకే సమయానికి నిద్రపోతే.. వారితోపాటు పిల్లలూ నిద్రలోకి జారుకుంటారు.
సాయంత్రంపూట పిల్లలు ఔట్‌డోర్స్ గేమ్స్‌లో పాల్గొనేలా చూడాలి.
దీనివల్ల వారి శరీరం అలిసిపోయి.. త్వరగా నిద్రపోవడానికి ఆస్కారం ఉంటుంది.



# మీ జుట్టు వేగంగా.. బలంగా పెరగాలంటే...

**శరీరానికి పూర్తి ప్రొటీన్, విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వాటి పెరుగుదల కూడా బాగుంటుంది. ఒక నివేదిక ప్రకారం, జుట్టు బలం, మెరుపు, వేగంగా పెరగడానికి సమతుల్య ఆహారం అవసరం. అందువల్ల, మీరు జుట్టు వేగంగా పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు తప్పక తినాలని నిపుణులు చెబుతున్నారు.**

**జుట్టు పెరుగుదలకు సూపర్ ఫుడ్స్:** జుట్టు వేగంగా పెరగడానికి పోషకాహారం ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉంది. సరైన ఆహారం లేకపోవడం, ఒత్తిడి, మారుతున్న జీవనశైలి కారణంగా జుట్టు రాలడం సమస్య వేగంగా పెరుగుతోంది. పరిశోధన ప్రకారం, మన జుట్టులో 90శాతం ప్రోటీన్ అంటే కెరాటిన్‌తో తయారవుతుంది. శరీరానికి పూర్తి ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వాటి పెరుగుదల కూడా బాగుంటుంది. ఒక నివేదిక ప్రకారం, జుట్టు బలం, మెరుపు, వేగంగా పెరగడానికి సమతుల్య ఆహారం అవసరం. అందువల్ల, మీరు జుట్టు వేగంగా పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు తప్పక తినాలని నిపుణులు చెబుతున్నారు.

1. **గుడ్డు** – గుడ్లలో ప్రోటీన్, బయోటిన్, జింక్ పుష్కలంగా ఉంటాయి. జుట్టు నిర్మాణానికి ప్రోటీన్ అవసరం. అంటే కెరాటిన్. బయోటిన్ జుట్టును బలపరుస్తుంది. దాని కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తుంది. జింక్ నెత్తిమీద చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.
2. **పాలకూర** – పాలకూరలో ఫోలేట్‌తో పాటు ఇనుము, విటమిన్ ఎ, సి ఉంటాయి. శరీరానికి ఆక్సిజన్ సరఫరా చేయడం ద్వారా ఇనుము జుట్టు మూలాలను బలపరుస్తుంది. విటమిన్ ఎ, సి తలపై సహజ నూనె అంటే సెబమ్ ఏర్పడటానికి సహాయపడతాయి. ఇది జుట్టు పొడిబారడాన్ని తగ్గిస్తుంది.
3. **బెర్రీలు** – స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్బెర్రీస్ వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు కణాలను ఫ్రీరాడికల్ నష్టం నుండి రక్షిస్తాయి. జుట్టు విచ్ఛిన్నతను నిరోధించే కొల్లాజెన్‌ను నిర్మించడంలో సహాయపడతాయి.
4. **చేపలు** – సాల్మన్, సార్డిన్ వంటి చేపలలో ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ డి, ప్రోటీన్లు లభిస్తాయి.. ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేస్తాయి. కొత్త జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తాయి. ఒమేగా3 జుట్టు పొడిగా మారడానికి అనుమతించదు.
5. **వాల్‌నట్స్** – వాల్‌నట్స్ ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఇ, బయోటిన్‌లకు చాలా మంచి మూలం. అవి జుట్టు కణాలలో వాపును తగ్గిస్తాయి. బలాన్ని పెంచుతాయి. బయోటిన్ జుట్టు రాలడాన్ని నివారిస్తుంది.
6. **క్యారెట్లు** – క్యారెట్లలో బీటాకెరోటిన్, విటమిన్ ఎ ఉంటాయి. ఇవి తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. జుట్టుకు సహజమైన మెరుపును తెస్తాయి. విటమిన్ ఎ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు విరిగిపోకుండా, రాలకుండా నిరోధిస్తుంది.
7. **విత్తనాలు** – గుమ్మడికాయ, అవిసె, చియా వంటి విత్తనాలలో జింక్, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ బి పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టు ఆకృతిని మెరుగుపరుస్తాయి. కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తాయి.
8. **బీన్స్** – బీన్స్ వంటి ఆహారాలు అంటే కిడ్నీ బీన్స్, చిక్‌పీస్, బ్లాక్ ఐడ్ బఠానీలు ప్రోటీన్, ఐరన్, బయోటిన్‌తో సమృద్ధిగా ఉంటాయి. ఇవి శాఖాహారులకు జుట్టుకు ఉత్తమమైన ఆహారాలు.
9. **చిలగడదుంప** – చిలగడదుంపలో బీటాకెరోటిన్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. ఇది తల చర్మం సహజ తేమను కూడా నిర్వహిస్తుంది.

(NOTE: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)





# ఓటీటీలోకి మెగాస్టార్ చిరంజీవి..

మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు మరో ఆసక్తికరమైన వార్త వినిపిస్తోంది. వెండితెరపై తనదైన నటన, కామెడీ టైమింగ్, డ్యాన్స్‌లతో కోట్లాది మంది ప్రేక్షకులను అలరిస్తున్న చిరంజీవి.. ఇప్పుడు ఓటీటీ వేదికపై కూడా సందడి చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ స్ట్రీమింగ్ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌లో ఆయన ఓ టాక్ షో చేయనున్నారనే వార్త ప్రస్తుతం సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ కార్యక్రమానికి 'మెగావర్స్' అనే పేరు ప్రచారంలోకి వచ్చింది. దీనికి సంబంధించి తాజాగా కొన్ని ఆసక్తికరమైన వివరాలు బయటకు వస్తున్నాయి.చిరంజీవి ప్రధాన ఆకర్షణగా తెరకెక్కనున్నట్లు ప్రచారం జరుగుతున్న 'మెగావర్స్' టాక్ షో కోసం నెట్‌ఫ్లిక్స్ భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమాన్ని మొత్తం 15 ఎపిసోడ్స్‌గా రూపొందించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఎపిసోడ్స్‌లో ఎవరెవరు పాల్గొంటారు? కార్యక్రమం ఏ తరహాలో సాగుతుంది? సినీ ప్రముఖులతో ఇంటర్వ్యూలు ఉంటాయా? లేక వినోదం, వ్యక్తిగత అనుభవాలు, సినిమా విశేషాల కలయికగా ఈ షో ఉంటుందా? అనే విషయాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. చిరంజీవికి ఉన్న అపారమైన అభిమానగణం, ఆయన మాటల్లోని చమత్కారం, ఇతర నటీనటులతో ఆయనకు ఉన్న అనుబంధం దృష్ట్యా ఈ కార్యక్రమంపై అంచనాలు పెరుగుతున్నాయి. ఒకవేళ ఈ వార్త నిజమైతే, మెగాస్టార్‌ను ఇప్పటివరకు వెండితెరపై చూసిన ప్రేక్షకులకు ఓటీటీలో మరో కొత్త కోణంలో చూసే అవకాశం లభించనుంది. 'మెగావర్స్' కార్యక్రమానికి సంబంధించిన షూటింగ్ మరో రెండు రోజుల్లోనే ప్రారంభం కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై నెట్‌ఫ్లిక్స్ నుంచి కానీ, చిరంజీవి బృందం నుంచి కానీ అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. షూటింగ్ ప్రారంభం, కార్యక్రమం విడుదల తేదీ, ఎపిసోడ్స్ ప్రసార విధానం వంటి అంశాలపై అధికారిక సమాచారం వస్తేనే పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఓటీటీ వేదికలపై ప్రముఖ నటీనటులు ప్రత్యేక కార్యక్రమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలో చిరంజీవి వంటి అగ్ర కథానాయకుడు టాక్ షోకు ముందుకు వస్తే, అది ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని కలిగించే అవకాశముంది. ప్రస్తుతం చిరంజీవి చేతిలో పలు ఆసక్తికరమైన సినిమా ప్రాజెక్టులు ఉన్నాయి. ఇప్పటికే ఆయన నటించిన చిత్రాలపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'విశ్వంభర' సినిమా గురించి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాకా చిత్రం కూడా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.

# అధికార పోరాటమే ఇతివృత్తంగా?



ప్రశాంత్ నీల్ 'కేజీఎఫ్' ఫ్రాంచైజీ, 'సలార్' చిత్రాల కథాంశాలు లార్జర్ దేన్ లైఫ్ తరహాలో సాగుతాయి. భయంకరమైన సమస్యల చుట్టూ కథల్ని నడుపుతూ.. అద్భుతమైన ఎలివేషన్స్‌తో హీరోల పాత్రను ప్రజెంట్ చేసి, క్యారెక్టరైజేషన్ విషయంలో ఓ బెంచ్ మార్క్‌ని సెట్ చేశాడు డైరెక్టర్ ప్రశాంత్ నీల్. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో ఆయన 'డ్రాగన్' చేస్తున్నాడు. దాంతో ఈ సినిమాపై అంచనాలు ప్రేక్షకుల్లో మామూలుగా లేవు. దానికి తగ్గట్టే 'డ్రాగన్' కథానేపథ్యం ప్రశాంత్‌నీల్ గత చిత్రాలను మించే స్థాయిలోనే ఉన్నది. నల్లమందు సామ్రాజ్యాధిపత్యం కోసం ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీ, గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీల మధ్య జరిగే పోరాటమే ఈ సినిమా ఇతివృత్తమని తెలిసింది. బ్రిటీష్ పాలనానంతరం 1960ల్లో భారతదేశంలో జరిగే కాల్పనిక కథ ఇదని, తీవ్రమైన అధికార పోరాటం చుట్టూ కథ నడుస్తుందని సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో జరుగుతున్నది. ఎన్టీఆర్‌పై కీలక సన్నివేశాలతోపాటు భారీ యాక్షన్ ఎపిసోడ్స్‌ని కూడా చిత్రీకరిస్తున్నారు. డిసెంబర్ చివరినాటికి షూటింగ్ మొత్తం పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రశాంత్‌నీల్ ముందుకెళ్తున్నారట. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్, వీఎఫ్ఎక్స్ పనులు కూడా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది జూన్ 11న సినిమాను విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అనిల్‌కపూర్ ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారు. బిజు మీనన్, బాబీ సింహా, అశుతోష్ రాణా, ఖుష్బూ సుందర్, రాజీవ్ కనకాల ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, నందమూరి కల్యాణ్‌రామ్, నిర్మాణం: మైత్రీ మూవీమేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్.

# హిమాలయాల్లో ధ్యానం చేసుకుంటూ..



చిత్రలహరి, బ్రోచేవారెవరురా, అల వైకుంఠపురములో, విరాట పర్వం, దాస్ కా ధమ్కీ వంటి సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది. నటనతో పాటు గ్లామర్‌తోనూ అభిమానులను సంపాదించుకుంది. అయితే కెరీర్‌లో ఆశించిన స్థాయిలో వరుస విజయాలు అందుకోలేకపోవడంతో కొంతకాలం పాటు సినిమాలకు దూరంగా ఉంది. సినిమాలతో బిజీగా ఉన్న సమయంలో నివేదా పేతురాజ్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను కూడా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంది. తనకు ఓ వ్యక్తితో ఉన్న ప్రేమ బంధాన్ని పరిచయం చేస్తూ త్వరలో పెళ్లి చేసుకోబోతున్నట్లు గతంలో వెల్లడించింది. అయితే ఆ తర్వాత వారి బంధం గురించి పలు వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. దీంతో ఆమె వ్యక్తిగత జీవితం కూడా చర్చనీయాంశమైంది. జీవితంలో కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నానని చెప్పిన ఆమె.. మళ్లీ సినిమాల్లోకి రావడానికి అవకాశం కల్పించిన వారిపట్ల కృతజ్ఞతలు తెలిపింది. ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన 'సింగ్ గీతం' సినిమాతో తిరిగి ప్రేక్షకుల ముందుకు రావడం తనకు ఎంతో ప్రత్యేకమని ఆమె పేర్కొంది. ఈ సందర్భంగా దర్శకుడు నాగ్ అశ్విన్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది. ఈ సినిమా తనకు కొత్త జీవితాన్ని ఇచ్చిందనే భావనను వ్యక్తం చేస్తూ నివేదా పేతురాజ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. నాగ్ అశ్విన్ తనకు ఈ సినిమాలో అవకాశం ఇవ్వకపోయి ఉంటే ఎక్కడో హిమాలయాల్లో ధ్యానం చేసుకుంటూ ఉండేదాన్నని చెప్పుకొచ్చింది. సినిమాలను వదిలేయాలనుకున్న సమయంలో మళ్లీ మంచి చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడం ఆనందంగా ఉందని తెలిపింది. ప్రస్తుతం నివేదా పేతురాజ్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ప్రస్తుతం ఆదర్శకుటుంబం సినిమాలో కీలక పాత్రలో నటిస్తుంది.



# కంఫర్ట్ జోన్ వద్దు..

టాలీవుడ్, బాలీవుడ్ ఇండస్ట్రీలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో తనదైన ముద్ర వేసింది హీరోయిన్ కృతి సనన్. తెలుగులో అంతగా కలిసిరాకపోయినప్పటికీ స్టార్ హీరోల సరసన ఛాన్స్ కొట్టేసింది. ఇక ఇప్పుడు హిందీలో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అలరిస్తుంది. ఇటీవలే ఉత్తమ నటిగా జాతీయ అవార్డు గెలుచుకున్న ఈ ముద్దుగుమ్మ.. అటు నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి సొంతంగా నిర్మాణ సంస్థను ప్రారంభించింది. కంఫర్ట్ జోన్ నుండి బయటపడి, ఎలాంటి పాత్రలు చేయాలనుకుంటున్నావని కరీనా ఆమెను అడగగా, దీనికి కృతి స్పందిస్తూ, తాను ఇండస్ట్రీకి కొత్తగా వచ్చినప్పుడు, తనకు ఆఫర్ చేసిన కొన్ని పాత్రలలో ఉత్తమమైనదాన్ని ఎంచుకోవడంపై చాలా శ్రద్ధ పెట్టేదాన్నని చెప్పింది. "అద్భుతమైన అవకాశాలన్నీ ఒకేసారి రావు. చాలా కాలం పాటు, అంతా మంచి అమ్మాయి పాత్రలే. చాలా కాలంగా స్త్రీని పురుషుల దృష్టితోనే చూస్తున్నారు. అంటే 'సతీ సావిత్రి', సిగ్గరి, మొహమాటపడే, పోకిరీల నుండి కాపాడబడాల్సిన, ఎప్పుడూ తప్పు చేయని అమ్మాయి.ప్రజలు ఇప్పుడు మరింత వాస్తవికమైన, మానవీయమైన పాత్రలను రాస్తున్నారంటే చాలా ఉత్సాహంగా ఉంది. మా నవత్వం, మంచి అమ్మాయి పాత్రలు చేసి నాకు చాలా విసుగొచ్చింది. నిజ జీవితంలో నేను ఎలాగు మంచి అమ్మాయినే" అంటూ చెప్పుకొచ్చింది. ఇక కృతి సనన్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆమె బాలీవుడ్ సినిమాలపై ఫోకస్ చేసింది. గ్లామర్ పాత్రలతో సంబంధం లేకుండా కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ తనదైన ముద్ర వేస్తుంది.

# విజయ్‌రష్మికలపై దుష్ప్రచారం.. సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు





విజయ్ దేవరకొండ, రష్మిక పై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేశారు విరోష్ టీమ్. కాఫీ విత్ కరణ్ ప్రోగ్రాంలో విజయ్, రష్మిక పాల్గొన్న సందర్భంగా మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో కొందరు కావాలనే అసత్య ప్రచారం చేస్తున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ సైబర్ క్రైమ్ డిపార్ట్ మెంట్ డి.సి.పి.కి కంప్లైంట్ ఇచ్చారు. ఈ దుష్ప్రచారం విరోష్ జంటకు ఇబ్బందులు కలగజేసిందని వారి టీమ్ ప్రతినిధి ఫిర్యాదులో పేర్కొన్నారు. వాక్ స్వాతంత్ర్యాన్ని, అభిప్రాయాలు వెల్లడించడాన్ని, సద్విమర్శలను తాము గౌరవిస్తామని, అయితే ఇలా కావాలనే చేసే తప్పుదారి పట్టించేలా దుష్ప్రచారం చేయడాన్ని ఒప్పుకోమని విరోష్ టీమ్ పోలీస్ అధికారులకు తెలియజేశారు. ఈ ఫేక్ పోస్ట్ లకు సంబంధించిన అక్కౌంట్స్, స్క్రీన్ షాట్స్, ఇతర సమాచారాన్ని సైబర్ క్రైమ్ డి.సి.పి.కి వారు అందజేశారు. విరోష్ గౌరవాన్ని కాపాడేందుకు ఎప్పుడూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా వారి టీమ్ తెలియజేశారు.

ఈ ఫిర్యాదును స్వీకరించిన సైబర్ క్రైమ్ అధికారులు సమగ్ర విచారణ జరిపి తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మరోవైపు విజయ్ దేవరకొండ కూడా రష్మికతో ఉన్న ఓ రొమాంటిక్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. తమను ట్రోల్ చేస్తోన్న వారికి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. 'నా ప్రాణ స్నేహితురాలు, నా భార్య, నా ప్రియురాలు రష్మిక. మేం చాలా సంతోషంగా ఉన్నాం. రష్మికతో జీవితం పంచుకోవడం ఆశీర్వాదం. 'ఒకవేళ నేను, ఆమె ఈప్రపంచానికి వ్యతిరేకంగా ఉన్నామనిపిస్తే అలాగే కానివ్వండి. ప్రస్తుతం నా జీవితంలో ఎన్నడూ లేనంత సంతోషంగా ఉన్నా. పెళ్లి తర్వాత నేను అనుభవిస్తున్న సంతోషాన్ని నా ముఖంలో చూడండి. అలాగే నా నటనలో, నా సినిమాల్లో చూడగలరని ఆశిస్తున్నాను. నేను ఎంతో అదృష్టవంతురాలిని. నా కుటుంబం గురించి పూర్తిగా తెలియకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం ఫెమినిజం ముసుగులో జరుగుతున్న వేధింపు మాత్రమే. పదేళ్లుగా నాపై ప్రేమను కురిపిస్తూ, ఆదరిస్తున్నందుకు కన్నడ స్నేహితులు, అభిమానులకు కృతజ్ఞతలు' అని రాసుకొచ్చాడు విజయ్.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**